NEET - 2026
అన్ని కేటగిరీలలో
10 లోపు 7 ర్యాంకులు | 100 లోపు 45 ర్యాంకులు | 1000 లోపు 163 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నారాయణ విద్యార్థుల్లో 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ !
NEET - 2026
AIR 1 ARYAN GUPTA
AIR 9 GAURAV SINGH

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

nLearn®
Online learning app

## NEET 2026లో తెలుగు రాష్ట్రాల నుండి 2135 వరకు డాక్టర్లను సృష్టించి

## నారాయణ విద్యార్థులలో ప్రతి ముగ్గురిలో ఒకరిని డాక్టర్‌ని చేసి 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ

ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో




ARYAN GUPTA
App. No. 260410023990
(CIP)

RANVEER KUMAR
App. No. 260410035204
nPrep (Gen EWS)

ADITYA SHARMA
App. No. 260410342685
nPrep (Gen EWS)

GAURAV SINGH
App. No. 260410079810
nPrep

ANUSHKA CHOUDHARY
App. No. 260410021314
nPrep (OBC-NCL)

ఓపెన్ కేటగిరీలో

ఆల్ ఇండియా టాప్ 10లో 2 ర్యాంకులు

ఆల్ ఇండియా టాప్ 50లో 10 ర్యాంకులు

ఆల్ ఇండియా టాప్ 100లో 18 ర్యాంకులు

nPrep : Narayana Digital Learning Programme
CIP : Coaching Integration Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

## NEET 2026 ఓపెన్ కేటగిరీలో 500 లోపు టాప్ ర్యాంకులు

AIR 15 Krish Gupta App. No. 260411104787 nPrep
AIR 16 Kartik Chaudhary App. No. 260410189559 nPrep
AIR 22 Harshil Gupta App.No. 260410024522 nPrep
AIR 30 Akshit K. Gaur App.No. 260410850821 nPrep
AIR 31 Prakhar Bansal App.No. 260410156444 nPrep
AIR 35 Sabyasachi Laskar App.No. 260410945197 nPrep
AIR 39 Ranveer Kumar App.No. 260410035204 nPrep
AIR 50 Arnav Jindal App.No. 260410211081 nPrep
AIR 56 Bhavika Gupta App.No. 260410343476 nPrep
AIR 58 Anushka Choudhary App.No. 260410021314 nPrep
AIR 71 Bhavyaa Gunwal App.No. 260410001881 Classroom
AIR 72 Krish Chauhan App.No. 260410298589 nPrep
AIR 76 Aditya Sharma App.No. 260410342685 nPrep
AIR 78 Thanth K Vijaybhai App.No. 260410543156 nPrep
AIR 79 Divit Jain App.No. 260410146253 nPrep
AIR 97 Vinayak Garg App.No. 260410140823 nPrep
AIR 125 Srinivasa Reddy. V App.No. 260410246065 Classroom
AIR 142 Chaithra Y App.No. 260410013102 Classroom
AIR 145 Nidhi Yadav. App.No. 260410255961 Classroom
AIR 150 N Sai Shravya App.No. 260411027019 Classroom
AIR 188 R Jaswanth Ram. App.No. 260410271452 Classroom
AIR 194 Lohith Kumar. Y App.No. 260410511141 Classroom
AIR 199 M B Vardhan Reddy. App.No. 260410262142 Classroom
AIR 219 Shreya Kale. App.No. 260410028123 Classroom
AIR 237 Tanush V App.No. 260410280979 Classroom
AIR 238 Eashan Jagdeep D App.No. 260410100984 Classroom
AIR 258 Nishita App.No. 260410340507 Classroom
AIR 316 S Rohith Raju. D App.No. 260410723484 Classroom
AIR 347 Vaibhav Jindal App.No. 260411216433 nPrep
AIR 357 Saisha Jain. App.No. 260410096340 Classroom
AIR 371 Prashil Makwana. App.No. 260410346182 Classroom
AIR 434 Guru Bala Akhil. A App.No. 260411007179 Classroom
AIR 486 M Yashika. App.No. 260410226839 Classroom

Disclaimer: Some students are featured more than once for securing both Open Category and Category ranks.

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 10లో 7 ర్యాంకులు

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 100లో 45 ర్యాంకులు

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలో టాప్ 1000లో 163 ర్యాంకులు

### NEET LONG TERM 2026-27 MERIT CONCESSION

| MARKS IN NEET-2026 | % ON CONCESSIONS | MARKS IN NEET-2026 | % ON CONCESSIONS |
|---|---|---|---|
| >370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

nConnect
Tech-enabled performance tracking

NEET LONGTERM 1st BATCH STARTS FROM 20-07-2026

#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
www.narayanagroup.com

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

nLearn® Online learning app

# NEET-2026 ఫలితాల్లో 600 ఆపైన మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు



And Many More...

## EXTRAORDINARY PERFORMANCE FROM LONG TERM - VAIDYA 2025-26

| STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF | STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF |
|---|---|---|---|---|---|---|---|
| SHRIPARNA KADAM | 130 | 527 | 397 | UTTAKALLA SIRISHA | 242 | 521 | 279 |
| BHUKYA VASINI | 144 | 474 | 330 | ABDULLA SHAIK | 194 | 473 | 279 |
| JALTHARU PRANITHA | 145 | 473 | 328 | BATTULA MADHURI CH | 180 | 452 | 272 |
| KANUMURI VARUN TEJA | 143 | 465 | 322 | LIKHITHA SREE K | 214 | 485 | 271 |
| AKSHITHA | 143 | 459 | 316 | CHITTEM VENNELA | 162 | 433 | 271 |
| SINGANAMALA HARISH | 113 | 422 | 309 | G H RAMASWAMY NAI | 165 | 435 | 270 |
| SINDHU DORNADHULA | 158 | 465 | 307 | KOLEPAKA SMITHA | 155 | 424 | 269 |
| SOWMYA SREE PRATHAKOTA | 120 | 417 | 297 | SIVAKARTHIKEYAN I | 222 | 487 | 265 |
| YUVASRI V | 134 | 426 | 292 | MANNE DHANALAKSHMI | 162 | 425 | 263 |
| KARTHIK M | 154 | 444 | 290 | THARUNI NEELOTPALA K | 200 | 461 | 261 |
| TANISHA MANDLOI | 125 | 409 | 284 | KUMMARI AKHILA | 170 | 428 | 268 |

SCAN QR FOR ADMISSIONS

nConnect Tech-enabled performance tracking

ADMISSIONS ARE IN PROGRESS
FOR ALL COURSES 2026-27
JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS

CIP : Coaching Integration Programme

nPrep : Narayana Digital Learning Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Marks improvement in Long-term Students

| Student Name | NEET 25 (Marks) | Re-NEET 26 (Marks) | Increase in marks |
|---|---|---|---|
| GOLLA SREESANTH | 170 | 557 | 387 |
| EDIGA AKSHITHA | 204 | 620 | 416 |
| J CHARAN KUMAR | 200 | 525 | 325 |
| J RAJ KRISHNA | 224 | 583 | 359 |


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

Sri Chaitanya

NEET-LONG TERM
VAIDYAH 2027
ADMISSIONS OPEN

NEET 2026 RESULTS

Infinity Learn

## సమాజంలో మీ బిడ్డను 'డాక్టర్ గారు' అని పిలుస్తుంటే మీ గుండె గర్వంతో ఉప్పొంగే ఆ క్షణం కోసమే...

# శ్రీచైతన్య అహర్నిశలూ శ్రమిస్తుంది!

NTA ప్రకటించిన...ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సాధించిన టాప్ 100 లోపు ర్యాంకులన్నీ ఒక్క శ్రీచైతన్యవే! మరే ఇతర విద్యాసంస్థకూ లేనేలేవు.




UPLAKSHYA GOYAL
APP. No.260410040821 (DLP)

GAURAV SINGH
APP. No.260410079810 (DLP)

BURA SAI SHARAN
APP. No.260410265143 (OBC)
Sri Chaitanya Techno School Student

KANDAGATLA HANEESH
APP. No.260410276126 (OBC)
2 Yrs. Class-room Student

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 17 ర్యాంకులు

| RANK | Name | APP. NO. |
|---|---|---|
| 16 | KARTIK CHAUDHARY | 260410189559(DLP) |
| 19 | BURA SAI SHARAN | 260410265143 |
| 20 | VAISHNAVI DAS | 260410422227 |
| 21 | KANDAGATLA HANEESH | 260410276126 |
| 36 | NAMALA PRERANA | 260410220543 |
| 38 | A SAI CHARAN REDDY | 260410372176 |
| 39 | RANVEER KUMAR | 260410035204(DLP) |
| 40 | SATWIK PATNAIK | 260410480479 |
| 48 | SUCHITA MANNE | 260410008470 |
| 62 | RAVIKIRAN KINI | 260411223968 |
| 63 | PRAKUL GARG | 260410044721 |
| 74 | GRANDHI HANEESH | 260410580705 |
| 83 | K S G TEJOARUNIMA | [illegible] |
| 86 | R JAYASHANMUKHI | [illegible] |
| 91 | RUTUMBIKA MOHANTY | [illegible] |

ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు, అహర్నిశలు శ్రమించిన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు 17 ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీలో 100 లోపు 71 ర్యాంకులు

Scan the QR Code for NEET LONG-TERM Registration

శ్రీచైతన్య విద్యాసంస్థలు

www.srichaitanya.net | Ph: 040 66 06 06 06

## NEET 2026 Results

శ్రీచైతన్య మైక్రో షెడ్యూల్స్... క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీలపై తిరుగులేని పట్టు! పక్కా ప్రణాళికతో NEET 2026లో ర్యాంకుల ప్రభంజనం సృష్టించిన ఏకైక సంస్థ శ్రీచైతన్య!

# వేలాది ర్యాంకులతో విద్యార్థులను గెలిపించిన విజయవాడ శ్రీచైతన్య

గాయత్రి భవన్, శ్రీవైభవి ఎయిమ్స్ క్యాంపస్, శ్రీవశిష్ఠ భవన్, సరస్వతి భవన్, శారద భవన్, ఇంద్ర భవన్...



NEET 2026 టాప్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన

## ఆలిండియా ఆల్ కేటగిరీల్లో టాప్ 10 లోపు ర్యాంకులు

| Rank | Name | Appl. No. | |
|---|---|---|---|
| 2 | RANVEER KUMAR | APPL.NO: 260410035204 | (Gen-Ews) (DLP) |
| 2 | PORIKA SUNNY (తెలంగాణ విద్యార్థి) | APPL.NO: 260410688632 | (ST) |
| ALL INDIA 3 | UPLAKSHYA GOYAL (DLP) | Appl No: 260410040821 | |
| ALL INDIA 3 | KETHAVATH PRANITH (ST) | Appl No: 260410224962 | |
| 5 | BURA SAI SHARAN (ఆంధ్రప్రదేశ్ విద్యార్థి) | Appl No: 260410265143 | |
| 6 | K HANEESH (తెలంగాణ విద్యార్థి) | Appl No: 260410276126 | (OBC-NCL) |
| 9 | GAURAV SINGH | Appl No: 260410079810 | (DLP) |

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

| RANK | Name | APP. NO. |
|---|---|---|
| 103 | K HARIKA DEVI SRI ANUHYA | 260410287893 |
| 108 | PRIYANSHU LAMBA | 260410653073(DLP) |
| 118 | ABHIRAM M | 260410873752 |
| 123 | D SHREEGOPAL AGRAWAL | 260410037261 |
| 126 | VADDEPALLI DUSHYANT | 260410770172 |
| 156 | K V MAHANT AKSHAJ REDDY | 260410218503 |
| 158 | MAMIDI CHAITANYA | 260410474980 |
| 159 | UNNATHI JONNALA | 260410253585 |
| 167 | RAGHURAM M | 260410875192 |
| 184 | SPARS GARG | 260410011215(DLP) |
| 214 | HARSH SINGH | 260410003723(DLP) |
| 223 | VANNALI SIRI CHANDANA | 260410856184 |
| 239 | THALARI SAAI KATHIK | 260410229656 |
| 244 | H VENKATESH SHOLAPURKAR | 260411356794 |
| 259 | SAFIYASH | 260410954332(DLP) |
| 271 | SAI JITESH GOLLA | 260410938692 |
| 276 | AYUSH PRASAD | 260410471726 |
| 277 | T AJAY GOUD | 260410984359 |
| 282 | KAMIREDDY GNANA VENKAT | 260411027168 |
| 283 | GORRELA SAMPATH DIKSHIT | 260410393054 |
| 287 | SELVANITHIESH N | 260410118301 |
| 291 | K S DHEVESH KARTHIK | 260410350590 |
| 292 | M VENKATA NAGASAI RUPAK | 260410293252 |
| 352 | SEELAVALASA UTTAMRAMSAI | 260410295190 |
| 359 | ATYAM SAKET | 260410297514 |
| 368 | AVANEESH C CHINIWAL | 260410168350 |
| 393 | SUDHARSAN MS | 260410847664 |
| 406 | YERRA ABHIGNA SREENIDHI | 260410448865 |
| 416 | DURGA BS | 260410077099(DLP) |
| 423 | JAVVAJI SIVA NISHANTH | 260410852525 |
| 436 | LIKHITH P GOWDA | 260410864203 |
| 472 | SAGAN J S | 260410735807 |
| 494 | PORIKA SUNNY | 260410688632 |
| 513 | SHAIK MOHAMMAD REHAN | 260410449604 |
| 521 | SRIKRISHNA S | 260410517939 |
| 533 | PAILLA REVANTH REDDY | 260410449523 |
| 549 | M MARUTHI SATYA SRIKAR | 260410805228 |
| 596 | HEMATEJ JANGAM | 260410425523 |
| 599 | N SASHIVADAN REDDY | 260410783943 |
| 610 | KETHAVATH PRANITH | 260410224962 |
| 621 | SAHITI GEETIKA GUNITHI | 260410461348 |
| 624 | SAMBANGI JASWANTH NAIDU | 260410378440 |
| 625 | VENUTHURLA JANVITHA | 260410331110 |
| 639 | GUDEPU KRISHNA ADVIKA | 260410366840 |
| 645 | VARSHITA SRI SAI VEMULAPALLI | 260410908906 |
| 658 | PERIKETI ANURAAG | 260410303523 |
| 663 | S M NOOR UL HASSAN | 260410299940 |
| 694 | KAPADIA DARSHIL VIMAL | 260410131865(DLP) |
| 711 | GODA ADITYA | 260410491232 |
| 754 | TARUN S S | 260410040567 |
| 759 | PAARTH KUMAR CHOUDHARY | 260410261254 |
| 764 | UPPALAPATI BHAVITHA | 260410250065 |
| 769 | DANDAMUDI JAGRUTHI | 260410451841 |
| 823 | NAGABOOPATHY A N | 260410450529 |
| 862 | J KRISHNA CHAITANYA | 260410257706 |
| 864 | SURYA S | 260411051017 |
| 873 | ERINA FARAZ FARISHTA | 260410719096 |
| 890 | NARRA NIKHIL | 260410254661 |
| 891 | LOHIT GANDRA | 260410257394 |
| 905 | AVULA HARSHITH | 260410229729 |
| 959 | DAYANITHA P | 260411326918 |
| 962 | KIRTI | 260410327306 |
| 965 | ELAVALA BHAVADEEP REDDY | 260410415225 |
| 966 | K SIDHARTH | 260410279457 |
| 967 | SRIPATHI VAISHNAVI | 260410784148 |
| 970 | KOTTANA SAI BHAVYA | 260410391615 |
| 992 | H SINGH SARANGDEVOT | 260411038488(DLP) |

*Congratulations to Students, Parents & Staff*

మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో NEET-2026 లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా లాంగ్‌టర్మ్‌లో 330 మందికి తెలుగురాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్



## Sri Chaitanya VAIDYAH MISSILE-720 Programme

మరిన్ని వివరాలకు: 91779 54222, 98843 94035, 80082 32244, 89772 88668

Merit concessions based on NEET-2026 Marks in Andhra Pradesh

| Marks range | Concession |
|---|---|
| >450 | 90% |
| 440 to 449 | 80% |
| 430 to 439 | 70% |
| 420 to 429 | 60% |
| 410 to 419 | 50% |
| 400 to 409 | 30% |
| 390 to 399 | 20% |

Note: above concessions are applicable upto 24th July 2026

VIJAYAWADA: GIRLS RESI: SRI VYBHAVI-8008232244, 9515914411 | BOYS RESI: SRIPRADHA BHAVAN-9177954222,8977288668, 9100085360 | DAYS: INDRA TOWERS - 9676398777, 8142566888, 9849488444 |VISAKHAPATNAM: BOYS RESI: SRI PADHA BHAVAN, DWARAKANAGAR-9177524187, 8106034888| GIRLS RESI: SRI VAIBHAVI CAMPUS, WALTAIR UPLANDS-8790563336, 7396555694 | SRI PADHA BHAVAN, BOYAPALEM 9494012024, 7989126399, 9177201369 | DAYS: SRI PADHA BHAVAN, DWARAKANAGAR 9177524187, 8106034888 | SOUDHAMINI SOUDHA CAMPUS, GAJUWAKA 9177643514, 9908953988 | RAMAN BHAVAN, KURMANNAPALEM-8985645131,9848375896 | TIRUPATHI: DAYS & RESI BOYS:MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877 | VEDA VYAS BHAVAN-3-8978333491 | DAYS & RESI GIRLS: VEDA VYAS BHAVAN-1-9100091734, 9398279448 | NELLORE-9701977666 | KURNOOL: DAYS: PADMAVATHI BHAVAN-9494668663, 9515982277 | ANANTHAPUR-9100026952, 9704511666 | KAKINADA: DAYS & RESI: KAKINADA CAMPUS - 9494666361, 9493788099 | RAJAHMUNDARY: 9652990151, 9177665465 | GUNTUR: DAYS & RESI: NEET LONG TERM CAMPUS- 9704288444, 9502875525, 9177503618, 9100918604 | TIRUPATHI: VEDAVYAS-1: 9100091734, 9398279448 | VEDAVYAS-3: 8978333491 | MAIN CAMPUS: 0877-2284474, 0877-2252535, 9966445018, 9912340877

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

Sri Chaitanya ACADEMY

India's Most Trusted Result-Oriented Coaching Center!

ADMISSIONS OPEN NEET & IIT-JEE 1 & 2 Years Courses

VISAKHAPATNAM: DWARAKA NAGAR - 91774 44307, 95151 11047 | GAJUWAKA - 95152 22373, 70931 85111

Know Your Place Among Crores of Students

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount — Get UPTO 100% SCHOLARSHIP*

- NASA Trips
- Gadgets
- Cash Prizes

SCORE 2026 FOR GRADES 3-11 INDIA'S LARGEST TALENT SEARCH EXAM Sri Chaitanya Outstanding Achiever Reward Examination

For students of classes 3 to 11 (CBSE & STATE)

శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి

Exam Dates 4 అక్టోబర్ & 11 అక్టోబర్ 2026

Scan the QR code for Registration

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50

విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు 7లో

సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్: మంత్రి దుర్గేష్

# కూత పెట్టిన తొలి హైడ్రోజన్ రైలు

**హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ**

**పచ్చదనం పరిరక్షణ కోసం రైల్వేలో ఇది చరిత్రాత్మకం: ప్రధాని**

**జపాన్, చైనా, అమెరికా తర్వాత భారత్‌లోనే హైడ్రోజన్ రైలు**

**చండీగఢ్,జులై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోడీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని >>7



శుక్రవారం హర్యానాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఎపి

**మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ ప్రారంభోత్సవంలో మంత్రి లోకేష్**

**వర్చువల్‌గా 75 స్టేషన్లను ప్రారంభించిన ప్రధాని మోడీ**

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర అని, రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంకింద12.56 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన మంగళగిరి రైల్వేస్టేషన్‌ను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రైల్వేస్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రగ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల >>7



శుక్రవారం కమ్యూనికేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

**బెంగాల్‌లో అత్యధికంగా 93.7% పోలింగ్**

**మీనాక్షి నటరాజన్ నామినేషన్ నిర్ణయం ఆర్వోదే**

**'సర్' తర్వాత సిఎం రేవంత్‌కు రెండు ఓట్లుండవు**

**మీడియా, కమ్యూనికేషన్ అధికారుల మీట్‌లో సిఇసి జ్ఞానేశ్ కుమార్**

**హైదరాబాద్,జులై 17: ప్రభాతవార్త, ప్రధానప్రతినిధి:** దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఈప్రక్రియలో భాగస్వాములందరికీ కీలక బాద్యతలుంటాయని ఎన్నికల కమిషన్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో దేశ వ్యాప్తంగా మీడియా, కమ్యూనికేషన్ అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన అనేక విషయాలను వెల్లడించారు. ఎన్నికలసంఘం ప్రతి ఒక్క కార్యాచరణ కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని, ఎన్నికల చట్టాలు, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా జారీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థుల్లో అవగాహన పెంచేందుకుగాను >>7

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త

**వికసిత్ భారత్ ఎన్డీయే లక్ష్యం**

**సంక్షోభంలో ఉన్న రాష్ట్రానికి సహకరిస్తున్నాం: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

**ప్రజల వద్దకే రుణాలు అసాధారణం: సిఎం చంద్రబాబు**

**వివిధ వర్గాలకు రూ.3,216 కోట్ల రుణాలు పంపిణి**



శుక్రవారం నరసరావుపేటలో జరిగిన రుణమేళాలో చెక్కులు పంపిణీ చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సిఎం చంద్రబాబు తదితరులు

**నరసరావుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నరసరావుపేటలో భారీ రుణమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజల వద్దకేవెళ్లి రుణాలు అందించటం గర్వకారణమని, బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలేకాదని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములన్నారు. రైతు భవిష్యత్తు మార్చ డానికి, యువత కలలు నెరవేర్చడానికి, పారిశ్రామికవేత్తల లక్ష్యం నెరవేర డానికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వ్యాఖ్యానించారు. గత వైసీపీ పాలనంతా సమస్యల సుడిగుండమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యా నించారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రానికి తిప్పలు తెచ్చిందని, కూటమి అధికారంలోకి వచ్చాకే ఆ రుణాల్ని కేంద్ర సహకారంతో రీషెడ్యూలుచేసి రూ.1,538 కోట్లు ఆదా చేశామని అన్నారు. పలనాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి (క్రెడిట్ అవుట్ రీచ్) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పలనాడు జిల్లాలో 1,03,246మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు.ఇందులో భాగంగా 15వేల మంది డ్వాక్రా మహిళలకు,13,355 మంది పారిశ్రామికవేత్తలకురుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. పలనాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నాం. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యం.మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా >>7



# 'తల్లికి వందనం' 22న ఖాతాల్లో జమ

**1 నుంచి ఇంటర్ దాకా 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి**

**గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీలకూ వర్తింపు: మంత్రి లోకేష్**

**విజయవాడ.జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం అర్హుల వివరాలు మనమిత్ర, లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకూ 67,47,190 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం జారీ చేసిన జీవోను విద్యామంత్రి నారా లోకేష్ విడుదల చేసారు.చదువుకునే ప్రతి చిన్నారికి తల్లికి వందనం పథకం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంచేశారు. ఏ మంచి పని చేపట్టాలన్నా తల్లిని తల చుకుని ప్రారంభిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.పిల్లల బంగారు భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు విద్యాశాఖను చేపట్టిన నారా లోకేష్..పిల్లల చదువులకు మూలధనంగా అందించే ఆర్థిక సాయం పథకానికి తల్లికి వందనంగా నామకరణం చేశారు. చదివే పిల్లలు అందరికీ వారి తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఎన్నికలకు ముందు యువగళంపాదయాత్రలో ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలుచేశారు. రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే తల్లికి వందనం నిధులు 22వ తేదీ నుంచి తల్లుల ఖాతాల్లో జమ చేసేలా జీవో విడుదల చేశారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎద్యుకేషన్ రూపొందించేందుకు లోకేష్ ఒక బృహత్తర యజ్ఞం చేపట్టారు. తల్లికి వందనం దేశంలోనే విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, అతి ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకంగా నిలుస్తోంది. ఎటువంటి ఆంక్షల్లేకుండా..పిల్లలను చదివించడమే అర్హతగా రూపొందించిన తల్లికి వందనం పథకం నిధులు ఈనెల 22వతేదీ నుంచి 24వరకు తల్లుల ఖాతాలకు జమ అయ్యేలా ఏర్పాట్లు చేశారు. వరసగా రెండో ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే నిధులు విడుదల చేయడం పిల్లల >>7



# బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

**59వ పిఎంగా 20న బాధ్యతల స్వీకారం**

**లండన్,జులై 17:** బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీబర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయనసోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేకసమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహ్మూద్ అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా షబానా మహ్మూద్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈ ఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదని వ్యాఖ్యానించారు. సోమవారం >>7

# రొయ్యల మేత ధరలు తగ్గించండి..

**పొగాకు రైతులను వెంటనే ఆదుకోండి: కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ, జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** రొయ్యల మేత తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను స్థిరీకరించేందుకు కేంద్రం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రొయ్యల మేతకు వినియోగించే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగటం ఆక్వా సాగుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కారణంగా సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా తన ఇంటికి వచ్చినప్పుడు ఘనస్వాగతం పలికారు.ఈ క్రమంలోనే అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకొచ్చారు. లక్షలాది మంది రైతులు, కార్మికులు, ప్రాసెసింగ్ కేంద్రాలు, ఎగుమతి దారులు, హేచరీలు, మేత తయారీ దారులు ఇతర అనుబంధ రంగాలకు ఆక్వా పరిశ్రమ ఉపాధి కల్పిస్తోందని సీఎం వివరించారు. మేత లభ్యతలో చిన్న అంతరాయం కూడా ఆక్వా రైతుల మనుగడ, ఎగుమతులపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతోందని తెలిపారు. రొయ్య మేత తయారీదారుల >>7




# నేడు నింగిలోకి విక్రమ్-1 రాకెట్

**ఉదయం 6 గంటల నుంచి కౌంట్ డౌన్**

**సూళ్లూరుపేట, జులై 17 ప్రభాతవార్త :** ప్రథమంగా ఇస్రో, స్వదేశీ ప్రైవేట్ కీలక భాగస్వామ్యతో రూపొందించిన విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 6 గంటలకు కౌంట్ డౌన్ మొదలుపెట్టి 11గంటల 30నిమిషాలకు రాకెట్ను నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరుగునున్నది. చిన్నపాటి రాకెట్ కావడంతో కేవలం ఐదున్నర గంటల కౌంట్ డౌన్‌తో ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇస్రోశాస్త్రవేత్తలు పూర్తిచేశారు. హైదరాబాదుకు చెందిన స్పేస్ టెక్‌స్టార్ట్ అప్ సమస్థ రూపొందించిన విక్రమ్1 అనే ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్ అనే నామకరణం చేశారు. విక్రమ్ రాకెట్ 24మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్‌లు కలిగి ఉన్న రాకెట్.రాకెట్ బరువును తగ్గించి,ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు.ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడుదశల్లో ఘన ఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్‌లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహాన్ని భూమికి 450కిలో మీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్‌లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమకాలిన కక్షలోనికి ప్రవేశ పెట్టేందుకువీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు.ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్షలోకి ప్రవేశపెట్టే సామర్థంతో ఈ రాకెట్ పనిచేస్తుంది.

# 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి



ప్రగడ కోటయ్య(ఫైల్)

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాబంధు, రాష్ట్ర చేనేత రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కూటమి ప్రభు త్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో చేనేత రంగ పటిష్టత ప్రగడ కోటయ్య ఆది నుంచి అలుపెరగని కృషి చేశారు. స్వాతంత్రం రాకముందు, వచ్చిన తరవాత రాష్ట్రంలో నేతన్న జీవన ప్రమా ణాలు మెరుగుపరచడానికి, నూలు సరఫరాకు ఉద్యమాలు నడిపిన చరిత్ర ప్రగడ కోటయ్యది. 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30వరకు కోటయ్య సత్యాగ్రహం నిర్వహించారు. పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నారు.దీంతో ఆనాటి కేంద్రప్రభుత్వం దిగి వచ్చి, ప్రగడ కోటయ్య డిమాండ్లకు అంగీకారం తెలపడంతో 75రోజుల పాటు సాగిన సత్యగ్రహం ఉద్యమాన్ని కోటయ్య విరమించారు. నేతన్నలకు మెరుగైన జీవనం అందించడానికి కోటయ్య జైలు జీవితం సైతం అను భవించారు. నెల్లూరు, చీరాల,రాజమండ్రిలో సహకార నూలు మిల్లుల ఏర్పాటుకు కృషి చేశారు. >>7




# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

**• ప్రభుత్వ ప్రతినిధుల క్రిమినల్ కేసుల వ్యవహారంపై బిల్లు • వర్షాకాలం సమావేశాల నుంచి మినహాయింపు! • జెపిసి నివేదిక ఆలస్యమయ్యే అవకాశం**

**న్యూఢిల్లీ,జులై 17:** దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ అనెక్స్‌లో బిజెపి ఎంపీ, జెపిసి ఛైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025పై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దీంతో అదనపు సమయం కోసం కేంద్రాన్ని కోరింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో తీవ్రచర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జెపిసి ఇటీ వల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది.శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ,ఎన్‌సిపి శరద్‌పవార్‌పార్టీ ఎంపి సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు.

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటే తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

న- బెర్ట్రండ్ రస్సెల్

# స్వయంకృతాపరాధమే!

ఎవ్వరికోసం ఎవరున్నారు పొండిరా పొండి! అన్న 'ధర్మదాత' సినిమాలో ఓ తండ్రి తన్నొదిలి వెళ్లిపోతున్నబిడ్డల్ని ఉద్దేశించి చేసిన ఆక్రందన చరణాలు గుర్తొస్తున్నాయంటే అంతకు మించిన ఉదంతమేదో మదిలో కదలాడుతున్నట్లే ఉంది. ఇప్పుడలాంటి మాటలే పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నోటంట వినిపిస్తున్నాయి. ఎంత మంది తన్నొదిలి వెళ్లిపోయినా తనకేంకాదని ఎంతో నిర్భీతిగా చెప్తున్నారు. ఆమె, ఆమె పార్టీ ఓటమి చెందినప్పట్నించీ రోజుకొక్కరుగా, లేకుంటే సమూహాలుగా తృణమూల్ కాంగ్రెస్‌ను వదిలిపెట్టి బయటపడిపోతున్నారు. అయినా ఆమెకు జంకూబొంకూలేదు. ఇంకెంత మంది వెళ్లిపోతారో మొహమాటం లేకుండా వెళ్లిపోవచ్చునంటున్నారు. ఎంత ధీమాయో ఆమెకి. ఇంత క్రితం వ్యవహారశైలిలో ఇంతే ధీమాగా ఉండే మాజీ ప్రధాని ఇందిరాగాంధీని చూసాం. భారతదేశంలో, ప్రాంతీయ రాజకీయ పార్టీల పుట్టుక, ఎదుగుదల ఎంత విచిత్రంగా ఉంటుందో దాని ఉత్థానపతనాలూ అంతే విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో 'అధికారాంతమున చూడవలెనన్నట్లు ఎంతటి వారికైనా అధికారం చలాయించినంత కాలమే తమ మాట చెల్లుబాటు అవుతోంది తప్ప ఆ తర్వాత వారికి మాటలు చెల్లుబాటు కావు. అధికారమున్నప్పుడు వందిమాగధులు, బజాభజంత్రీలు సర్వసాధారణం. ఆ తర్వాతే వారి తిప్పలు చూడాలి. పలుకరించే వారుండరు. వారు అధికారంలో ఉన్నప్పటి మంచి చర్యలు కూడా ప్రజావ్యతిరేక చర్యలుగా చిత్రీకరించబడతాయి. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడినా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి వుంటే పార్టీలో చీలికలు వచ్చి ఉండేవి కాకపో వచ్చు. ఎప్పుడైతే తాను ఓడారో అప్పుడే ఆమెకు చీడ మొదలైంది. పార్టీ అధ్యక్షురాలిగా ఉంటే ఉండు లేకుంటే అన్నంత స్థాయిలో ఆమెకు అంతక్రితం పరిపాలనలో ఉన్న సందర్భంలో ఆమె అడుగులకు మడుగులొత్తినవారే ఎదురు తిరిగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన నిర్ణయాలను ఇప్పుడు విమర్శిస్తున్నారు. అదే ఆమె మళ్లీ నెగ్గి అధికారంలో ఉండిఉంటే వీళ్లంతా మళ్లీ పదవుల కోసంఆమెను దండకాలతో వల్లించేవారు. కానీఇప్పుడైతే తాజా పరిస్థితుల రీత్యా దండ ఎప్పుడు వేద్దామా? అని ఎదురు చూస్తున్నారని చెప్పకతప్పదు. పార్టీ ఓటమి తర్వాత మమతా బెనర్జీ నాయకత్వానికి కొత్త సవాళ్లు ఎదురయ్యాయి. తిరుగుబాటు వర్గాల ఉనికి, బహిష్కృతులైన వారో, రాజీనామాలు సమర్పించిన వారికి అధికారబిజెపి ఇస్తున్న వత్తాసు కారణంగా ఆమె మిక్కిలి నలిగిపోతున్నారు. ఇవన్నీ అవకాశ రాజకీయాలకు పరాకాష్ఠ. ఇందుకు ఎవరికీ, ఏరాజకీయ పార్టీకీ మినహాయింపు లేదు. ఆమెతో విభేధించిన లోక్‌సభ సభ్యులు చాకచక్యంగా మరో గ్రూపు కట్టడంతో వారి కోసం ఎన్నికల కమిషన్‌లో నమోదైన దేశవ్యాప్త ప్రజలెవరికీ తెలియని ఓ రాజకీయ పార్టీ. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక్కసారిగా తెరపైకొచ్చేసింది. వామపక్షాల సుదీర్ఘ పాలనకు ముగింపుతెచ్చి అధికారంలోకి వచ్చిన తృణమూల్‌కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మమతాబెనర్జీ దాదాపు 3టర్మ్‌లు ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించారు. వామపక్షాల కంచుకోటను బద్ధలుకొట్టడం చాలాకష్టమని తెలిసినా ఎదురొడ్డి పోరాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏకు ఆధిపత్యం వహిస్తున్న భారతీయజనతా పార్టీపశ్చిమబెంగాల్‌లో ప్రాభవం కోసం ఎప్పుడైతే పావులు కదుపుతుందో అప్పట్నించే తృణమూల్ కాంగ్రెస్ కాస్త డిఫెన్స్‌లో పడింది. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి సజావుగా రాష్ట్రపాలన సాగించడంలో ఆమె వెను కడుగు వేశారు. పైగా సాధారణ పరిపాలనాంశాలను రాజకీయ యోచన వైపు నడిపించి నవ్వులపాలయ్యారు. జనంలో ఆమెకు నిరాదరణ ఉందన్న విషయాన్నిగుర్తించ లేకపోయారు. స్వరాష్ట్రంలో 15ఏళ్లపాటు ఆధిపత్యం చలాయించి తాజా ఎన్నికల్లో ఓటమి ఆమె స్వయంకృతా పరాధమే అయినా తన శక్తినంతా కూడకట్టి కేంద్ర ప్రభుత్వం మీద ప్రయోగించారే తప్ప పార్టీ నిర్మాణం కోసం, కార్యకర్తల్లో విశ్వాసం కల్పించే ప్రయత్నం చేయలేకపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాయకత్వశైలి, సంస్థాగత బలహీనతలను సమీక్షించుకుని మళ్లీ కూడగట్టుకు నేందుకు ప్రయత్నించడం అవసరం. కానీ మమతాధోరణిలో రాజీవైఖరి కనపడడం లేదు. మళ్లీ వామపక్షాలు పుంజుకోడానికిఅవకాశాలు కల్పిస్తున్నట్లుగా విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో నిరుద్యోగంపాలు ఎక్కువే. పరిశ్రమల అభివృద్ధిపై ఆశలు అడియాసలయ్యాయి. అవినీతి ఆరోపణలను పెద్దగాపట్టించుకోలేదు. ప్రతిపక్షాల మాటంటేపడేది కాదు. అధికార కేంద్రీకరణతో పాటు, బంధుప్రీతిగా చెప్పబడిన తన మేనల్లుడికి అధికార కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించడం పార్టీ శ్రేణులకు రుచించలేదు. సంస్థా గత ఐక్య విషయంలో అడ్డొచ్చిన అన్నిఅంశాలను పరిశీలించి విశ్లేషించుకుని తగు నిర్ణయాలు తీసుకుంటే ఆ పార్టీకి మనుగడ ఉండే అవకాశముంది. లేకుంటే ఏ రాజకీయ పార్టీయైనా ప్రజాదరణకు దూరమై కాలగర్భంలో కలిసిపోయినా ఆశ్చర్యం లేదు. ఇప్పుడు అధికారం లేకపోవచ్చు. కొద్దోగొప్పో చెప్పుకోదగినస్థాయిలోఎమ్మెల్యేలు గెలిచారు. ఎఇపీలు కూడా ఉన్నారు. ఎంపీలుగ్రూపులుగా వేరే ఊరూ పేరులేని రాజకీయ పార్టీకి చేరబడిపోయి అనర్హతవేటు నుంచి గట్టెక్కారు. ఎవరినీ నమ్మలేక కలకత్తాలోని పార్టీ కార్యాలయాల భవనాలనూ కాపాడుకోలేని పరిస్థితి ఉంది. అధికారం ఉన్నా లేకున్నా తాము జనంతోటేనన్న స్పష్టమైన సంకే తాలు పంపాల్సిన బాధ్యత మమతాబెనర్జీపైఉంది. రాజ కీయాలనడపడంలో సంఘర్షణ వైఖరి తగ్గించుకోవడం కలిసొస్తుంది.

జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్లరాదు, అనుభవపూర్వకంగా మాత్రమే వస్తుంది.



మార్షల్

తనకోసం జీవించువాడు సామాన్యుడు, ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు, మహనీయుడు.



బైరన్

## ప్రజావాక్కు

### విద్యారంగంపై వాతావరణ ప్రభావం

వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పుడు విద్యా రంగంపైనా తీవ్రంగా పడుతోంది. దేశంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగాపెద్దసంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు దూరమవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. తీవ్రమైన ఎండలు కేవలం ఆరోగ్య సమస్యలకు మాత్రమే కాకుండా, విద్యార్థుల అభ్యాసం, హాజరు, మానసిక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి సెలవులను పొడిగించడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యా క్యాలెండర్‌ను పునఃసమీక్షిం చాల్సి న అవసరంఉంది. ఉదయం వేళల్లో తరగతులు నిర్వ హించడం, అవసరమైతే ఆన్‌లైన్ లేదా మిశ్రమ బోధన విధానాలను అమలు చేయడం, పాఠశాలల్లో తాగునీరు, నీడ, శీతలీకరణ సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపట్టాలి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ గురుకుల ఫ్రీడమ్ స్కూల్‌లో కొన్నిమౌలిక వసతులు, నూతన సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్య అవసరం. ట్రైబల్ ఫ్రీడమ్ స్కూల్‌కుచాలా దూరం నుండి విద్యార్థులు వస్తున్నారు. నిరక్షరాస్య కుటుంబాలు, డ్రాప్ అవుట్ విద్యార్థులు, ఇప్పుడే విద్యాభ్యాసం చేస్తున్నారు. సబ్జెక్ట్స్ తొందరగా అర్థంకాక వెనకబడి ఉన్నారు. కనుక కొందరు విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారు. ఫ్రీడమ్ స్కూల్ టీచర్స్‌కు నోటీసులు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటకరంగం కేవలం వినోదసాధనం మాత్రమే కాదు, అది ఆర్థికవ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు, అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. రవాణా, పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలి.

### కరవును అధిగమించాలంటే..

ఇప్పటికే వర్షాలు పడి కళకళలాడాల్సిన జలాశయాలు నీటి చుక్క లేక వెలవెలపోతున్నాయి. మరోపక్క పొలాల్లోనే ఎండిపోతున్న వారి నార్లు. జలాశయాల్లో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతం. కరవు ప్రభావం నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ప్రకృతి మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకోవాలి. నీరు నిల్వ వుంటే ఎలాంటి కరవునైనా అధిగమించవచ్చు. నీటిని ఆదా చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి. అంతేకాకుండా చెరువులలో నిర్మించిన కట్టడాలను తొలగించి, అందులో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే, ఎండా కాలంలో కూడా నీళ్ళు పుష్కలంగా లభిస్తాయి. ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించి నీటి నిల్వలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను పెంచుకోవచ్చు. ఎక్కడ నీళ్ళు ఉంటాయో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. అందుకోసం నదుల అనుసంధానం జరిగితే, వృధాగా సముద్రంలో కలిసే నీటిని ఉపయోగించుకోవచ్చు. ఎలాంటి కరవునైనా ఎదుర్కోవచ్చు.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఆధార్ వివరాలు ఐచ్ఛికం మాత్రమే

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి కాదు. కానీ క్షేత్రస్థాయిలో బీఎల్‌ఓ అధికారులు ఆధార్ వివరాలు తీసుకుని ఓటరు హక్కులకు గోప్యత భంగం కలిగిస్తూ ఆధార్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. ఓటరు స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్ వివరాలు తీసుకోవాలి. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### బిసిల అభ్యున్నతికి కృషి చేయాలి

బిసి కుటుంబాలు చాలా వరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు పెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అదిసమంజసమే. ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న కోచింగ్ కేంద్రాలలో కూడా నామమాత్రపు ఫీజు ఉంటే ఎంతో మంది పోటీలో తప్పక నెగ్గుతారు. ప్రభుత్వం చేపట్టే ఇతర నూతన పథకాల్లో ఈ అంశాన్ని చేర్చాలి.

- బి.మేఘానాదం, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

**తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈ పరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయం విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమై ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నం పెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగి కృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుండి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన మేరకు రైతులకు ఊరట కల్పించలేకపోతున్నారు. మానవుడు చేస్తున్న దగాలే కాదు ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడా రైతన్నలపై పిచ్చిబట్టి, పగబట్టి, వ్యవహరిస్తున్నదేమోనని పిస్తున్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. ఎల్‌నినో కారణంగా దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఈ ఖరీఫ్ సీజన్‌పై ప్రభావం చూపుతున్నది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడిన ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ సంక్షోభం ఏర్పడి వ్యవసాయానికి కోలుకోలేని దెబ్బతగులుతుందని చెప్తున్నారు. దేశ వాతావరణ పరిస్థితులపై 'క్లైమేట్ ట్రెండ్' సంస్థ ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. భారత్‌లో అంతంత మాత్రంగా ఉన్న వర్షపాతం సూపర్ ఎల్‌నినో ఏర్పడడంతో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. దేశంలో నైరుతి రుతుపవనాల అంతరాయంతో పాటు అనిశ్చిత స్థితికి దారితీస్తుందంటున్నారు. తెలుగు రాష్ట్రాలను పరిశీలించినా అధిక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారికంగానే ప్రకటించారు. సాధారణంగా తెలంగాణలో కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాలకుపైగా ఖరీఫ్‌లో సాగవుతుంది. ఈ నెల మొదటి వారం వరకు యాభైఐదు లక్షల వరకే సాగు చేశారు. అందులో వరి 6.4 శాతం మాత్రమే. వరి సాగు ఖరీఫ్‌లో సాధారణంగా 70 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటి నుండి అన్నీ సజావుగా సాగినా ఈసారి ముప్పై లక్షలకు మించదని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా యాభై రెండు శాతం సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. ఇవే పరిస్థితులు కొనసాగితే విత్తిన మెట్ట పంటలు కూడా దక్కే అవకాశాలు లేవు. ఇప్పటికే నీటి కోసం నోర్వెళ్లబెడుతున్నాయి. పప్పు దినుసులు సాగు ఇప్పటికే తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో మరింత దిగజారిపోయే ప్రమాదకర సంకేతాలు వెలువడుతున్నాయి. పప్పుధాన్యాల ధరలకు అదుపు ఉండదు. కృష్ణా, గోదావరి వాటి ఉపనదులపైఉన్న ప్రాజెక్టుల ఆయకట్టలో పంటల సాగు పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉంది. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు రాబోతున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెపుతున్నా అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు దృష్టి పెట్టాలని పాలకులు పదేపదే చెప్తున్నారే

**ఒక్క మాట**

తప్ప నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం లేదు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రైతులకుఅందుబాటులో లేవు. ఉన్నత స్థాయిలో ఆదేశాలు ఇస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు యధావిధిగా మోసపోతూనే ఉన్నారు. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నా, తమకు సేవలుచేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. ఈ యేడాది కూడా ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ ఎత్తునే నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. పంపిణీ అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ నకిలీ నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు కట్టడి చేయలేకపోతున్నారు. ఇక మార్కెట్ మాయాజాలం గురించి ఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. యేడాది యేడాదికి దళారీల దోపిడీలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత పెరగడంతో వన్య ప్రాణులు మైదాన ప్రాంతంలోకి ముఖ్యంగా పంటలకు భారీ నష్టం కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. ఒకటి, రెండు కాదు. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసమైపోతున్నాయి. రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఇంతటి కష్టనష్టాల సాగులో మునిగితేలుతున్న రైతన్నలకు ఇప్పుడు ఎల్‌నినో రూపంలో వస్తున్న కరవుతో కోలుకోలేకుండాపోతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. తమకు జరిగిన అన్యాయాలను నిరసిస్తూ అన్నదాతలు అప్పుడప్పుడు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తమ సమస్యలు పాలకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం సంఘటితం కాలేకపోతున్నారు. అందుకు వారికున్న ఇబ్బందులు వారికున్నాయి. గత రెండు శతాబ్దాలుగా పరిశీలించినా ఏదో ఒకటి, రెండు సార్లు తప్ప రైతులు సంఘటితంగా ఉద్యమించిన సందర్భాలు లేవని చెప్పచ్చు. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహం ప్రకారం ఈసంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దాదాపురెండు లక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ నిరసనలు కొనసాగించారు. ఈనిరసనల్లో వందలాది మంది మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు లేఖ రాసిపెట్టి తనువుచాలించారు. రైతులు సంఘటితంగా ఇటీవల కాలంలో పోరాటం జరిపిన సమ్మెగా దీన్ని పేర్కొనవచ్చు. అంతకుముందు బ్రిటిష్ పాల కుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం మూడు చట్టాలను తీసుకువచ్చింది. ఆచట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్డీ సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమంజరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలనే నినాదంతో సాగిన ఆ ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆతర్వాత 1930ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీ చేయాలని తదితర ముప్పైఐదు డిమాండ్లు ఢిల్లీని చుట్టుముట్టిన రైతు ఉద్యమానికి తలవంచిన ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధిక శాతం డిమాండ్లను అంగీకరించింది. మొన్న కేంద్రప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లకు అంగీకరించి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకుంది. ఏది ఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈపరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనేవిషయంవిస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. •

# పర్యాటక రంగంలో భద్రతకే మొదటి ప్రాధాన్యత

సి. హెచ్. ప్రతాప్

భారతీయులలో అంతర్జాతీయ విహారయాత్రల పట్ల ఆసక్తి గడిచిన కొద్ది కాలంగా ఊహించని స్థాయిలో వృద్ధి చెందుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించాలనే కాంక్షతో లక్షలాది మంది ప్రజలు విదేశీ ప్రయాణాలను ప్రణాళిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలైన వియత్నాం, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా వంటి ప్రాంతాలు భారతీయ పర్యాటకులకు అత్యంత అనుకూలమైన వేదికలుగా మారాయి. ఈ దేశాలలోని వైవిధ్యభరితమైన సంస్కృతి, ప్రకృతిఅందాలు, సులభతరమైన ప్రయాణ వసతులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే పర్యాటక రంగం ఇంతగా విస్తరిస్తున్న తరుణంలో, ఇటీవల వియత్నాం దేశంలో చోటు చేసుకున్న స్పీడ్‌బోట్ ప్రమాదం అంతర్జాతీయ పర్యాటక రంగంలో భద్రతా ప్రమాణాల ఆవశ్యకతను, అత్యవసర రక్షణ చర్యల ప్రాముఖ్యతను ప్రపంచానికి స్పష్టంగా గుర్తు చేసింది. విహారయాత్ర అనేది మానసిక ఉల్లాసాన్ని, జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను అందించాల్సిన అద్భుతమైన అనుభవం. కానీ అతిచిన్న నిర్లక్ష్యం లేదా భద్రతా లోపాలు సంభవించి నప్పుడు ఆ ఆహ్లాదకరమైన వాతావరణం క్షణాల్లో తీవ్ర విషాదంగా మారుతుందనే కఠిన వాస్తవాన్ని వియత్నాం పడవ ప్రమాద ఘటన నిరూపించింది. అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణంలో అకస్మాత్తుగా తీవ్ర మైన మార్పులు సంభవించాయి. ఆ సమయంలో స్పీడ్ బోట్ చురుగ్గా, వేగంగా మలుపు తిరగడం, అదే క్షణంలో పడవలోని ప్రయాణికులందరూ ఒకే వైపునకు కదలడం వల్ల జలవాహనం తన సమతుల్యతను కోల్పోయి ఒక్కసారిగా నీటిలో బోల్తా పడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రయాణికుల రక్షణకు అవసరమైన ప్రాణరక్షక జాకెట్లు బోట్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ప్రతి ప్రయాణికుడు నిబంధనల ప్రకారం ధరించాడా లేదా అనే అంశం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. జలరవాణా రంగంలో ప్రాణరక్షక జాకెట్లు, సీటు బెల్టులు, ప్రయాణానికి ముందు ఇచ్చే అత్యవసర రక్షణ సూచనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యే నిబంధనలు కావు. అవి మానవ ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన రక్షణ కవచాలు. ప్రస్తుత రోజుల్లో ప్రతి సంవత్సరం కోట్లాది మంది భారతీయ పౌరులు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. వివిధ కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు, స్నేహితుల సమూహాలు, కుటుంబాలుపెద్ద సంఖ్యలో అంతర్జాతీయ పర్యాటక ప్యాకేజీలను ఎంచుకుంటున్నారు. అయితే పర్యాటకులు తాము సందర్శించబోయే ప్రదేశాలలోని అందాలపై, వినోదంపై చూపేఆసక్తితోపాటు, అక్కడ లభించే భద్రతావసతులపై కూడా సమానమైనశ్రద్ధ చూపించాల్సిన బాధ్యత ఉంది. పర్యాటక సేవల నిర్వాహకులు అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తున్నారా లేదా అని ప్రయాణికులు ముందే పరిశీలించాలి. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలాస్పందించాలి, ప్రాణరక్షక పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలని పర్యాటకులకు కనీసఅవగాహన ఉండటం అవసరం. పర్యాటకరంగ నిర్వహణసంస్థలుకూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పుడు ఎంతటి లాభదాయకమైన ప్రయాణాలనైనా నిస్సంకోచంగావాయిదా వేయాలి. ప్రతి ప్రయాణా నికిముందు పర్యాటకులకు

# పటిష్ట జలమార్గమే వాణిజ్యానికి సరైన 'రూటు'

డి జె మోహన రావు

ప్రపంచ వాణిజ్య రంగంలో పోటీ స్వరూపం వేగంగా మారుతోంది. ఒకప్పుడు చౌక శ్రమశక్తి ఆధారంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం పోటీతత్వానికి ప్రధాన కొలమానంగా ఉండేది. అయితే నేడు ప్రపంచ సరఫరా గొలుసుల యుగంలో, ఉత్పత్తి చేసిన వస్తువులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎంత వేగంగా, ఎంత తక్కువ సరుకు రవాణా వ్యయంతో చేర్చగలమన్నదే దేశాల ఆర్థిక సామర్థ్యాన్ని నిర్ణయిస్తోంది. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలుస్తున్నప్పటికీ, సమర్థవంతమైన సరుకు రవాణా వ్యవస్థను నిర్మించడం ఇప్పటికీ ప్రధాన సవాలుగానే ఉంది. గతంలో భారత సరుకు రవాణా వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో 13-14 శాతంగా అంచనా వేయబడగా, పరిశ్రమల ప్రోత్సాహం అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)-ఎన్‌సీఏఈఆర్ తాజా అధ్యయనం ప్రకారం అది సుమారు 7.97 శాతానికి తగ్గినట్లు వెల్లడైంది. అయినప్పటికీ, అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే ఈ వ్యయాన్ని మరింత తగ్గించాల్సిన అవసరం ఉందని అదే అధ్యయనం సూచిస్తోంది. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగాన్ని ప్రపంచ మార్కెట్‌లో మరింత పోటీతత్వంతో నిలబెట్టగల వ్యూహాత్మక సాధనంగా జలరవాణా ప్రాధాన్యం సంతరించుకుంది. భారతదేశానికి సుమారు 7,500 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, దాదాపు 14,500 కిలోమీటర్ల మేర నౌకాయానానికి అనువైన నదులు, కాలువలు, సముద్రంతో అనుసంధానమైన ఉప్పునీటి సరస్సులు, జలాశయాలు ఉన్నాయి. అయినప్పటికీ, దేశీయ సరుకు రవాణాలో అంతర్గత జలమార్గాల వాటా ఇప్పటికీ సుమారు 2-3 శాతం పరిధిలోనే ఉంది. సరుకు రవాణా ప్రధానంగా రోడ్డు, రైల్వే మార్గాలపైనే ఆధారపడటంతో జాతీయ రహదారులపై రద్దీ, ఇంధన వినియోగం, కాలుష్యం, రవాణా సమయం పెరుగుతున్నాయి. దీనికి భిన్నంగా జలరవాణా తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ సరుకును తరలించే సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా, దీర్ఘదూరాల్లో భారీ సరుకును వ్యయ సమర్థంగా రవాణా చేసే అత్యంత సమర్థమైన మార్గాలలో ఒకటిగా నిలుస్తుంది. అందువల్ల జలరవాణా కేవలం ప్రత్యామ్నాయ రవాణా విధానం మాత్రమే కాదు, దేశ ఆర్థికపోటీతత్వాన్ని బలోపేతం చేసే మౌలిక వ్యూహం. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో సముద్ర రవాణా ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తోంది. పరిమాణం పరంగా దేశ విదేశీ వాణిజ్యంలో సుమారు 95 శాతం, విలువ పరంగా దాదాపు 68-70 శాతం ఓడరేవుల ద్వారానే జరుగుతోంది. అయితే దేశంలోని పారిశ్రామిక కేంద్రాల నుంచి ఓడరేవులకు సరుకునుచేర్చే అంతర్గత రవాణా వ్యయమే అనేక సందర్భాల్లో సముద్ర రవాణా వ్యయానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా మారుతోంది. ఈ బలహీనతను అధిగమించాలంటే సాగర్‌మాల కార్యక్రమాన్ని అంతర్గత జలమార్గాలు, ప్రత్యేకసరుకు రవాణా రైలు మార్గాలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక



ఆర్థిక మండళ్లతో సమర్థంగా అనుసంధానించాలి. అప్పుడే ఉత్పత్తి కేంద్రం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు సమగ్ర బహుళ రవాణా వ్యవస్థ ఏర్పడి, భారత తయారీ రంగానికి మరింత పోటీతత్వం లభిస్తుంది. అయితే భారతజలమార్గాల అభివృద్ధి అనేక ప్రకృతిసిద్ధమైన, నిర్మాణాత్మకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. నదీ గర్భాల్లో విస్తృతంగా పూడిక పేరుకుపోవడం వల్ల నౌకల రాకపోకలకు అవసరమైన కనీస లోతు ఏడాది పొడవునా అందుబాటులో ఉండటం లేదు. వర్షాకాలంలో వరదలు, వేసవిలో నీటి మట్టం తగ్గిపోవడం వంటి పరిస్థితులు నౌకాయానానికి ఆటంకంగా మారుతున్నాయి. ఈ సమస్యకు తరచూ పూడికతీయడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. నదుల ప్రవాహ స్వభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, పూడిక నిర్వహణ, నదీ తీరాల స్థిరీకరణ, అవసరమైన చోట నౌకాయానానికి అనువైన నీటి మట్టాన్ని నిర్వహించే చర్యలను చేపట్టాలి. ఇందుకోసం అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ, జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో పాటు నౌకాయానానికి అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కూడా సమాంతరంగా జరగాలి. దేశంలో ప్రకటించిన 111 జాతీయ జలమార్గాల మొత్తం పొడవు 20 వేల కిలోమీటర్లకు పైగా ఉంది. జలమార్గాల అభివృద్ధి అంటే కేవలం నదులలో నౌకలు నడపడం మాత్రమే కాదు. ఆధునిక సరుకు టెర్మినళ్లు, గిడ్డంగులు, శీతల నిల్వ కేంద్రాలు, కంటైనర్ నిర్వహణ సదుపాయాలు, డిజిటల్ నౌకాయాన వ్యవస్థలు, రాత్రి నౌకాయాన సౌకర్యాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఇప్పటికే జాతీయ జలమార్గం-1, జలమార్గం-2లో అమలులో ఉన్న రివర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఇతర జాతీయ జలమార్గాలకు కూడా విస్తరించాలి. దీంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా సామర్థ్యం, సమయపాలన, విశ్వసనీయత కూడా మెరుగుపడుతుంది. జలరవాణా విస్తరణ పర్యావరణ పరిరక్షణతో సమతుల్యంగా సాగాలి. గంగా డాల్ఫిన్ వంటి అరుదైన జలచరాల మనుగడకు భంగం కలగకుండా ప్రతి జలమార్గ ప్రాజెక్టుకు శాస్త్రీయ పర్యావరణ ప్రభావ అంచనా తప్పనిసరిగా నిర్వహించాలి. అదే సమయంలో ద్రవీకృత సహజ వాయువు, విద్యుత్, హరిత హైడ్రోజన్ వంటి పరిశుభ్రమైన ఇంధనాలతో నడిచేనౌకలను ప్రోత్స హించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించవచ్చు. ఈ లక్ష్య సాధనలో ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తోంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, జలమార్గాల ప్రణాళికలను ఒకే డిజిటల్ వేదికపై సమన్వయం చేయడం ద్వారా మౌలిక సదుపాయాల అభి వృద్ధిలో సమగ్ర దృష్టిని తీసుకువచ్చే ప్రయత్నం జరుగు తోంది. అయినప్పటికీ, భూసేకరణలో జాప్యం, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం, కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం వంటి పరిపాలనాపరమైన సవాళ్లు ప్రాజెక్టుల అమ లును ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల మౌలిక సదుపా యాల అభివృద్ధితోపాటు సింగిల్‌విండో అనుమతులు, వ్యా పార సరళీకరణ, వేగవంతమైన నిర్ణయవ్యవస్థలను కూడా సమాన ప్రాధాన్యంతో అమలుచేయాలి. భారీమౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్య నమూనాలను మరింత సమర్థంగా అమలు చేయడంతోపాటు బ్లూబాండ్లు, హరిత ఆర్థిక వనరులు, ప్రపంచబ్యాంకు వంటి అంతర్జాతీయసంస్థల



శుక్రవారం మంగళగిరి అమృత్ భారత్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు

# దక్షిణాదిలో నం.1 రాష్ట్రంగా ఎపి

>> శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలో అనేక సంస్థలు ఉన్నాయి. కేవలం ఒకే సంస్థ మొత్తం భారతదేశాన్ని కలుపుతుంది. అదే మన రైల్వే సంస్థ. మన జీవిత ప్రయాణంలో ఎప్పుడో ఒకప్పుడు రైల్వే ప్లాట్‌ఫామ్‌పై వేచి చూసి ఉంటారు, రైలు కిటికీలోంచి బయటకు చూసి ఉంటారు లేదా భారతీయ రైల్వేలో ఒక ముఖ్యమైన ప్రయాణం చేసి ఉంటారు. అందుకే భారతీయ రైల్వే ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అది భారతదేశ జాతీయ సమైక్యత, సమగ్రతకు ఒకగొప్ప సాధనం. దేశ అభివృద్ధిలో రైల్వేలది కీలకపాత్ర. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ గారు రైల్వే వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

**దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలి:** గతంలో దశాబ్దాల తరబడి భారతీయ రైల్వేలు రద్దీగా ఉండే స్టేషన్లు, ఆలస్యమయ్యే రైళ్లు, పాతబడిన మౌలిక సదుపాయాలకు మారుపేరుగా ఉండేవి. నేడు, ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు వందే భారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ భద్రతా సాంకేతికత, 100 విద్యుదీకరణ, ఆధునిక సరుకు రవాణా కారిడార్లు, ఆధునీకరించిన రైల్వే స్టేషన్లు, హైడ్రోజన్ ఆధారిత రైళ్ల గురించి ప్రపంచం మాట్లాడుకుంటోంది. ఇది సాధారణ ఆధునీకరణ మాత్రమే కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతీయ రైల్వేలో జరుగుతున్న అతిపెద్ద మార్పు ఇది. ఇది ఒక రైల్వే విప్లవం. దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వేలు అభివృద్ధి చెందాలనేది ప్రధాని మోదీ ఆలోచన. నరేంద్ర మోదీ నాయకత్వంలో, రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ దార్శనికతతో, భారతీయ రైల్వే చరిత్రలోనే అతిపెద్ద ఆధునీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ భారతదేశానికి హైస్పీడ్ రైలును తీసుకువస్తూ, ప్రపంచ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలను నిర్మించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని నిరూపిస్తోంది. మన మంగళగిరి రైల్వేస్టేషన్ లో ఎక్కువ రైళ్లు ఆగేలా చూడాలని ఈ సందర్భంగా పెద్దలను కోరుతున్నా.

**దక్షిణ భారతదేశంలో నెం.1 రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం:** రైల్వే స్టేషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి జరగాలి. ఈ రోజు పెద్దఎత్తున మనం ప్రజారాజధాని అమరావతిని అభివృద్ధి చేసుకుంటున్నాం. అమరావతిలో కేవలం భవనాలు నిర్మించడమే కాదు ఎయిర్, రోడ్డు కనెక్టివిటీ, రైలు కనెక్టివిటీ అనేది చాలా ముఖ్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మూడింటిని అనుసంధానం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఒక ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్ వర్క్ ఏర్పాటుచేసే దిశగా ముందుకు వెళ్తున్నాం. 2019 నుంచి 2024 వరకు అభివృద్ధి నిలిచిపోయింది. అమరావతి పనులు నిలిపివేశారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పెద్దఎత్తున అమరావతి పనులు పరుగెత్తిస్తున్నారు. అమరావతిని గ్లోబల్ సిటీగా తయారుచేయాలనేది మనందరి లక్ష్యం. 60 ఏళ్ల పాటు హైదరాబాద్‌ను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకున్నాం. అలాంటిది 2014లో కట్టుబట్టలతో మెడపట్టి బయటకు గెంటేశారు. ఈ రోజు హైదరాబాద్ ను చూసి అసూయ పడుతున్నా, ఆ అసూయ నాలో కసిపెంచింది.



## నీట్ ఫలితాల్లో ఆలిండియాలో అగ్రస్థానంలో శ్రీచైతన్య
### ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంక్ శ్రీచైతన్య విద్యార్థిదే

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** శుక్రవారం విడుదలైన నీట్– 2026 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్,3వ ర్యాంక్, 9వ ర్యాంక్ తో పాటు ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10 లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది.ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ ఆర్యన్ గుప్త, 3వ ర్యాంక్‌ను ఉపలక్ శ్యాగోయల్, 9వర్యాంక్ గౌరవ్ సింగ్‌తోపాటు ఆలిండియా 5వ ర్యాంక్ బురా సాయి శరన్, 6వ ర్యాంక్ కె హనీష్ సాధించిన విద్యారునతలు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కావడం గమనార్హం. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10లోపు 3 ర్యాంకులు, 20 లోపు 6 ర్యాంకులు.50 లోపు 12 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 84 ర్యాంకులు, కేటగిరి ర్యాంకుల్లో 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 67 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ...."నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్ 2026లో ఎన్ని సవాళ్లు ఎదురైనా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా ఫీల్ అవుతున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్ టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు.

## సాంస్కృతిక ప్రతిపాదనలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్
### నెలరోజుల్లోనే సర్క్యులర్ జారీ: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే ధ్యేయంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విజయవంతంగా కొనసాగిస్తున్న న్యూఢిల్లీ పర్యటనలో మరో కీలక అడుగు పడింది.రెండో రోజు పర్యటనలో భాగంగా మధ్యాహ్నం కేంద్ర సాంస్కృతికశాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్‌తో మంత్రి భేటీ అయి ఏపీ సాంస్కృతిక రంగానికి మహర్దశ చేకూర్చే 5 అత్యంత కీలకమైన పెండింగ్ ప్రతిపాదనల నివేదికను సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వ నిరంతర ప్రత్యేక ఫాలోఅప్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనలపై కేంద్ర కార్యదర్శి వివేక్ అగర్వాల్ అత్యంత సానుకూలంగా స్పందించారు. వీటికి అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి నెల రోజుల్లోనే స్పష్టమైన రూపాన్ని తీసుకువస్తామని, త్వరలోనే అధికారిక సర్క్యులర్‌ను జారీ చేస్తామని మంత్రి కందుల దుర్గేష్‌కు కేంద్ర కార్యదర్శి స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ పరిణామాల పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ త్వరలోనే రాష్ట్ర సాంస్కృతిక రంగానికి మహర్దశ రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

## సిఎం చంద్రబాబు అధ్యక్షతన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** "కేంద్ర ప్రాయోజిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా సమగ్ర కార్యాచరణ రూపొందించుకుని కృషి చేయాలని టీడీపీ ఎంపీలకు సీఎం ఆదేశించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో మన పార్టీ స్టాండ్‌కు అనువుగా వ్యవహరించండి,ఎన్డీఏ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణపై చర్చ జరిగింది. అమరావతిలో మౌలిక సౌకర్యాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణపై చర్చించారు. గోదావరిపెన్నా నదుల అనుసంధాన ప్రక్రియ, కార్యాచరణపై చర్చ జరిగింది. రాయలసీమకు సాగునీటి కోసం గోదావరిపెన్నా అనుసంధానంపై చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్‌కు సౌకర్యాలు, రైల్వే భూముల కేటాయింపుపై చర్చించారు. రైల్వే జోన్ పూర్తిస్థాయి కార్యకలాపాల ప్రారంభంపై చర్చ జరిగింది. రాష్ట్రంలో నూతన పెట్రోలియం రిఫైనరీల ఏర్పాటుపై చర్చించారు. పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి, భారీ పరిశ్రమలతో ఉపాధి కల్పనపై చర్చ జరిగింది. సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం, ఫేక్ న్యూస్ కట్టడిపై చర్చించారు. వ్యవస్థలపై జరుగుతున్న దాడుల అంశం పార్లమెంటులో ప్రస్తావనపై చర్చించారు. ఎంపీలు లేవనెత్తిన సమస్యలు, కేంద్రం దృష్టికి తేవాల్సిన అంశాలపై చర్చించారు. చట్ట సవరణలు, కొత్త బిల్లుల పట్ల పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు, ఎస్ఐఆర్ అంశాలపై చర్చించారు.అయోధ్య విరాళాలు, సభలో చర్చించాల్సిన ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రతి బిల్లుకు మద్దతు ఉండాలన్నారు.ఆక్వా, పొగాకు రైతు సమస్యలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎంపీ లావు పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మహిళలపై వ్యక్తిత్వ హననాన్ని టీడీపీ సీరియస్‌గా తీసుకుంది. పార్లమెంట్ వేదికగా గళమెత్తుతాం. షెల్ కంపెనీలు పెట్టి మోసగించే అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం కానున్న భోగాపురం విమానాశ్రయం అంశం చర్చించాం" అని ఎంపీ లావు పేర్కొన్నారు.

# ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త

>> ప్రయోజనాలు చేకూరతాయి. రెండేళ్ల క్రితం రాష్ట్రం అంతా సమస్యల సుడిగుండంలో ఉంది. ఏపీలో ఆర్థిక విధ్వంసం చేశారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయి. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుంది. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్‌గా మార్చేందుకు కేంద్రం రూ.40వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తాం అని సీఎం వివరించారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది బ్యాంకు ఖాతాలు, జీఎస్టీ శ్లాబ్‌లను కుదించి పారదర్శక విధానం తెచ్చారు. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు కేంద్ర మంత్రి నిర్మల తీసుకొచ్చారు. ఈ తరహా క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమాల్ని 6జిల్లాల్లో నిర్వహించేందుకు తక్షణమే అంగీకరించారు. త్వరలోనే 3 నెలలకు ఒకటి చొప్పున ఈ తరహా కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**అర్హులైన ప్రతి గడపకు బ్యాంకులు : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్:** దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చిరుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మెగా రుణమేళాలో భాగంగా లబ్దిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు.

**ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించారు. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ (దీదిదితీ) కి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు అందించారు. అలాగే విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను పంపిణీ చేశారు. పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించారు. వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యేలు చదలవాడ అరవింద్ బాబు, కన్నా లక్ష్మినారాయణ, జి వి ఆంజనేయులు, బ్రహ్మా రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, ఎరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ మరి రాజశేఖర్ తో పాటు బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# హైడ్రోజన్ రైలు

>> వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శమని కొనియాడారు. ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి. పర్యావరణహితంగా నమో గ్రీన్‌రైలు పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

## 'తల్లికి వందన'ం 22న ఖాతాల్లో జమ

>> విద్యకు ఎంతో సాయంగా నిలవనుంది. గతసారి పట్టణ ప్రాంతాల అంగన్ వాడీలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేశారు. ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్ వాడీలకు కూడా తల్లికి వందనం పథకం ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వేలమందికి పైగా అంగన్ వాడీ కార్యకర్తల పిల్లల చదువులకు తల్లికి వందనం పథకం కింద మూలధనం అందనుంది. 1 నుంచి 12వతరగతి వరకు విద్యనభ్యసించే 67,47,190 మంది విద్యార్థులకు సంబంధించి 42,70,802 మంది తల్లుల ఖాతాలో రూ.10,120 కోట్లను ప్రజాప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ కేవలం ఒక్కరికే డబ్బులు ఇచ్చేవారు. ఈ వివక్షాపూరిత విధానానికి ముగింపు పలికిన కూటమి ప్రభుత్వం చదువుకునే ప్రతిబిడ్డకు తల్లికి వందనం పథకం అందుతోంది. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు పడనివారికి నెలాఖరు నాటికి క్లియర్ చేయాలని మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. ఒకటో తరగతి, ఇంటర్ మొదటి ఏడాది అడ్మిషన్లు పూర్తి కాని లేదా ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి కాని లబ్దిదారులకు ఆగస్ట్ లో నిధులు విడుదల చేయనున్నారు. తల్లికి వందనం పథకం కింద అర్హులైన వారి వివరాలను మనమిత్ర, లీప్ యాప్ ల ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

## విజయవాడ జిజిహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు

**విజయవాడ,జులై17, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ జీజీహెచ్‌లో కొవిడ్ ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ రఘునందన్ తెలిపారు. 15 బెడ్లతో అధికారులు ఐసీయూ ఏర్పాటు చేశారన్నారు. కొవిడ్ కిట్లు, ఔషధాలు, ఆక్సిజన్ సిలిండర్లు, 10 మంది వైద్యుల బృందం, సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. కొవిడ్ లక్షణాలు ఉంటే టెస్టింగ్ చేసుకోవాలని సూచించారు. జీజీహెచ్ నుంచి ఇప్పటివరకూ 46 శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామని అన్నారు.46 మందిలో ఎవరికీ కొవిడ్ పాజిటివ్ రాలేదు రఘునందన్ పేర్కొన్నారు.ఇక ఎన్టీఆర్.కృష్ణా,గుంటూరు.ఏలూరు జిల్లాల పరిధి గ్రామాలల్లో పలువురు కొవిడ్ లక్షణాలతో ఇబ్బంది పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో అటువంటి వారు వైద్యపరీక్షలు చేయించుకోవడం అన్ని విధాలుగా మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## రాష్ట్రంలో మరో 5రోజులు వర్ష సూచన

**విజయవాడ,జులై 17.ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్యబంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్‌లో కొనసాగుతుంది. రాగల 24 గంటల్లో ఒడిశాలో ఒకట్రెండుచోట్ల వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు. ఉత్తరకోస్తాలో కొన్నిచోట్ల, కోస్తాంధ్రలో ఇవాళ, రేపు తేలి కపాటి జల్లులు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

## బ్రిటన్ కొత్త ప్రధాని

>> ఆండీ బర్న్‌హామ్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాజు ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానం అందుకోనున్నారు.

## రొయ్యల మేత ధరలు తగ్గించండి..

>> సంఘం చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ఏడాది జనవరి ఏప్రిల్ మధ్య కాలంలో రొయ్య మేత ధరలు భారీగా పెరిగాయని ఫలితంగా ఉత్పత్తి వ్యయం 20 శాతం కంటే ఎక్కువగా పెరిగిందని ముఖ్యమంత్రి వివరించారు.

## 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

>> సోషల్‌మీడియా వంటి సాధనాలు కూడా ఇపుడు విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చాయయన్నారు. సమాచారలోపం లేకుండా ఎన్నికల అధికారులు స్పష్టమైన సమచార వ్యాప్తికి కృషిచేయడంలో కీలకంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆరురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విశేషమైన పోలింగ్‌శాతం నమోదయిందని అన్నారు.



ఆర్యన్ గుప్తా | గౌరవ్ సింగ్ | కార్తీక్ చౌదరి | క్రిష్ గుప్తా

నీట్2026 ఫలితాల్లో రికార్డులతో

## కొనసాగిన నారాయణ విజయ పరంపర!

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన రీ నీట్–2026 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆర్యన్ గుప్తా 1 వ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించాడు. అలాగే గౌరవ్ సింగ్ 9 వ ర్యాంక్, క్రిష్ గుప్తా 15వ ర్యాంక్, కార్తీక్ చౌదరి 16వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితోపాటు 22,30, 31, 35, 39, 50, 56, 58, 71, 72, 76, 78, 79, 97 వంటి 100లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 49 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 2, 3, 3, 9, 9, 11,12 వంటి 12 లోపు 9ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు, 1000 లోపు 163 ర్యాంకులు సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూరనారాయణ, పి.శరణినారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యార్థులు ఎదుర్కోబోయే సవాళ్లను ముందే గుర్తించి, వారిని డిజిటల్ యుగంలో విజేతలుగా నిలిపేందుకు నారాయణ విద్యాసంస్థ అందరికంటే ముందుగానే నడుం బిగించిందన్నారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి ప్రతి విద్యార్థిని నీట్‌కి రెడీ చేసేందుకు సమగ్ర డిజిటల్ ఈకో సిస్టమ్‌ను ఆవిష్కరించిట్లు తెలిపారు. నీట్ 2027 నుండి రాబోతున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షా (సీబీటీ) విధానాన్ని విద్యార్థులు సులభంగా అలవాటు చేసుకునేలా ఎన్‌లెర్న్ డిజిటల్ ఉపయోగపడుతుండన్నారు. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ సాయంతో విద్యార్థుల చదువులోని బలాలు, బలహీనతలను విశ్లేషించి, వారికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు డైరెక్టర్ పి. శరణి నారాయణ మాట్లాడుతూ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో సీబీఎస్ఈ వారు తయా రుచేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. జాతీయస్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

## 26న రాష్ట్ర పండుగగా ప్రగడ కోటయ్య జయంతి

>> 200కుపైగా చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ్యునిగా చివరిశ్వాస వరకూ చేనేతల అభ్యున్నతికి ప్రగడ కోటయ్య శ్రమించారు. కోటయ్య సేవలను కొనియాడతూ ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రజాబంధుగా నామకరణం చేసి సత్కరించారు. 1915, జూలై 26న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించిన ప్రగడ కోటయ్య 1995 నవంబరు 26న తుది శ్వాస విడిచారు. ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. నేతన్నలు ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేష్

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వాగతం పలికిన మంత్రి లోకేష్

**విజయవాడ.జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రఆర్థికశాఖ మంత్రినిర్మలా సీతారామన్‌కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్వాగతంపలికారు. పల్నాడు జిల్లా నర్సరావుపేటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగారుణమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ముందుగా ఉండవల్లి నివాసానికి చేరుకున్న నిర్మలకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌ను మంత్రి శాలువాతో సత్కరించారు.



## డి.సిఎం పవన్‌ను పరామర్శించిన ఉపసభాపతి

**విజయవాడ.జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం సాయంత్రం ఉప సభాపతి రఘురామ కృష్ణం రాజు , పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు, నిర్మాతలు, న్యాయవాదులు, మీడియా సంస్థల నిర్వాహకులు కలిసి పరామర్శించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ కలిసిన వారిలో శాసనసభ విప్ బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, జనసేన నేతలు తాతంశెట్టి నాగేంద్ర, గంజి చిరంజీవి, ప్రముఖ నిర్మాత నవీన్ ఎర్నేని, ప్రముఖ న్యాయవాది అశ్విన్ కుమార్, మహా న్యూస్ సీఎండీ మారెళ్ల వంశీకృష్ణ, ప్రైమ్ 9 సీఎండీ బండి రఘువీర్ శ్రీనివాస్, సీఈఓ వెంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# 75 'అమృత్ స్టేషన్లు

>> నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎవిన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 12 యేళ్లలో భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణలో రూ.40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా అనుసంధానం కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కొత్త స్టేషన్ భవనం, విశాలమైన నిరీక్షణ మందిరాలు, ఆధునిక సూచిక బోర్డులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు,దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి నట్లు చెప్పారు. తెలంగాణలోని ఇతర అమృత్ స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

18-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పునర్వసు కార్తె
పంచమి రా.3.45
పూర్వఫల్గుణి సా.6.06
వర్జ్యం : రా.1.21-రా.2.58
దు.తె.5.43-ఉ.7.23
శుభసమయం : ఉ.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఒకానొక శుభకార్యమును ఖరారుచేస్తారు.

**వృషభం:** తనఖాలు విడిపిస్తారు. ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి.

**మిథునం:** విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**సింహం:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చెందుతాయి.

**కన్య :** వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత కలిగి ఉండండి. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగి వుంటారు.

**తుల :** మాట పట్టింపులతో ఎంతోకాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీ వారెవరో, మీకు అపకారం చేసేవారెవరో స్పష్టంగా తెలుస్తుంది.

**ధనుస్సు:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. శుభవార్తలు అందుకుంటారు. ఆస్తివివాదాలు తీరుతాయి.

**మకరం :** కోర్టుకేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంతానం కోసం అధికంగా ఖర్చుచేస్తారు. ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పదవులలో హోదాలు లభించటానికి సహాయపడుతుంది.

**మీనం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులతో కలయిక.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**FORM No.VI(A)**

(Under Section 11(1) of Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (30 of 2013) and with sub-rule (1) of Rule 19 of Andhra Pradesh Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Rules, 2014.)

**PRELIMINARY NOTIFICATION**

REVGNT-GSEC0LARR(GEN)/37/2025-SA(G3-1)-COLGNT **Date: 16-7-2026.**

Whereas it appears to the District Collector, Guntur District that the lands specified in the Schedule below admeasuring a total extent of **Ac. 66.618 cts** in the **PALAPARRU** Villages of **PEDANANDIPADU** Mandal, Guntur District lands are needed for a public purpose, namely "Providing irrigation facilities by extending Guntur channel" **(From Km 67.100 to Km 70.900).** A notice to that effect is hereby given to all to whom it may concern in accordance with the provisions of Section 11(1) of the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No. 30 of 2013).

The proposed acquisition is exempted from Social Impact Assessment study as defined u/s 10A of Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 30 of 2013 as amended by Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation & Resettlement (Andhra Pradesh) Amendment Act, 2018 (Act No. 22 of 2018) vide Extra-ordinary issue No. 223 in AP State Gazette No.354 Dated:14.07.2026.

The Joint Collector, Guntur is appointed as Project Administrator vide notification issued in G.O.Ms.No.1 Revenue (LA) Dept., dated 02-01-2015 under section 43(1) of the Act for the purpose of Rehabilitation and Resettlement of the effected families if any.

Now, therefore in exercise of powers conferred under section 12 of the Act, the District Collector, Guntur hereby designates the Revenue Divisional Officer, Guntur and his staff and workmen to exercise the powers conferred under the above section.

Under Section 11(4) of the Act, no person shall make any transaction or cause any transaction of the land i.e., sale/purchase etc., or create any encumbrances on such land from the date of this notification without prior approval of the District Collector, Guntur/Land Acquisition Officer & Revenue Divisional Officer, Guntur.

Objections to the acquisition, if any, may be filed by the person(s) interested within 60(sixty) days from the date of publication of this Notification provided Under Scction-15 of the Act before the District Collector, Guntur /Land Acquisition Officer & Revenue Divisional Officer, Guntur.

**SCHEDULE**

| District: GUNTUR | | | | Mandal: PEDANANDIPADU | | Village: PALAPARRU | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Sl. No. | LPM Number | Classification | Total Extent – Ac.Cts ., | Extent under Acquisition – Ac. Cts | Name of the interested person | Boundaries(LPM Numbers) North | South | East | West | Details of trees, structures etc., if any |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 67 | PATTA | 3.252 | 1.597 | Muddana vani w/o Harinadh | 939 | 71 | 68 | 66,69 | - |
| 2 | 71 | PATTA | 3.334 | 1.739 | Panguluri Subbayamma w/o Venkateswarlu | 67 | 102, 104, 105 | 68, 486 | 69, 70 | - |
| 3 | 102 | PATTA | 1.418 | 0.329 | Kamma Naga Vasantha Prasad s/o subba rao | 71 | 103 | 104 | 101, 70 | - |
| 4 | 104 | PATTA | 5.823 | 4.693 | Kamma srinivasa rao s/o subba rao | 71 | 124 | 105, 106, 107 | 102, 103 | - |
| 5 | 106 | PATTA | 1.91 | 0.006 | Karanam Rajyam w/o Ramarao | 105 | 107 | 258 | 104 | - |
| 6 | 107 | PATTA | 1.911 | 0.246 | Popuri Chandra Lakshmi w/o Suresh babu | 106 | 124 | 258 | 104 | - |
| 7 | 123 | PATTA | 2.197 | 0.235 | Ganesuni ramanadh babu s/o mallaiah | 74, 124 | 165 | 125 | 121, 164 | - |
| 8 | 124 | DONKA | 0.664 | 0.139 | DONKA | 103, 104, 107, 258, | 123, 125,126, 1046, 253 | 257, 256, 255, 254 | 74, 167, 127 | - |
| 9 | 125 | PATTA | 1.511 | 1.348 | Muddana Subhash Chandra bose s/o Hanumaiah | 124 | 166 | 126 | 123, 165 | - |
| 10 | 165 | PATTA | 0.647 | 0.083 | Paritala Praveena w/o Venkatrao | 123 | 238 | 125, 166 | 164 | - |
| 11 | 166 | PATTA | 1.399 | 1.129 | Karanam Rama Chandra rao s/o Hanumaiah | 125 | 238, 239 | 126, 167 | 165, 238 | - |
| 12 | 227 | PATTA | 3.001 | 1.134 | Tanneeru Rajyalakshmi w/o Sambasiva Rao | 229 | 370, 721 | 228 | 226 | - |
| 13 | 228 | PATTA | 4.036 | 0.795 | Guntupalli Ranga Rao s/o Mastan | 229 | 721 | 247 | 227 | - |
| 14 | 229 | PATTA | 0.496 | 0.145 | Tammavarapu Satyanarayana s/o Sheshagiri rao | 230 | 227, 228 | 247 | 226 | - |
| 15 | 230 | PATTA | 1.374 | 0.4 | Cheerladinne Aruna w/o Srinivasa rao | 231 | 229 | 246, 247 | 226 | - |
| 16 | 231 | PATTA | 0.875 | 0.26 | Guntupalli Nagaraja kumari w/o Nageswara rao | 232 | 230 | 246 | 226 | - |
| 17 | 232 | PATTA | 1.378 | 0.426 | Guntupalli Anjamma w/o Venkateswarllu | 233 | 231 | 246 | 226 | - |
| 18 | 233 | PATTA | 1.37 | 0.447 | Davuluri Hemakumar s/o Srinivasa rao | 234 | 232 | 246 | 226 | - |
| 19 | 234 | PATTA | 4.354 | 1.56 | Davuluri Srinivasa rao s/o Pitchaiah | 910, 242 | 233 | 243, 246 | 221, 226 | - |
| 20 | 235 | PATTA | 4.993 | 0.018 | Davuluri Sumalatha w/o Rambabu | 236, 237 | 910 | 241, 242 | 221 | - |
| 21 | 238 | PATTA | 2.638 | 1.39 | Bandlamudi Chittemmai w/o Seshaiah | 166 | 239 | 166, 239 | 164, 1628 | - |
| 22 | 239 | PATTA | 3.962 | 1.387 | Duddempudi Sathish Kumar s/o Venkateswarlu | 166, 167 | 240, 243, 244 | 1046, 244 | 238, 1628 | - |
| 23 | 240 | PATTA | 1.187 | 0.822 | Valluri Siva Prasad s/o Sambasiva rao | 1628, 239 | 242 | 239, 243 | 241 | - |
| 24 | 241 | PATTA | 1.003 | 0.003 | Valluri Siva Prasad s/o Sambasiva rao | 237,1626, 1627,1628 | 242 | 240 | 235 | - |
| 25 | 242 | PATTA | 2.978 | 2.24 | Tella Veera Raghava Venkata Tulasi Phanikumar s/o Narasimharao | 240, 241 | 234, 243 | 243 | 235, 910 | - |
| 26 | 243 | PATTA | 5.462 | 0.521 | Bandlamudi Shyamsundar Rao S/o Seshaiah | 239 | 246 | 244, 245, 250, 249 | 234, 242, 240 | - |
| 27 | 412 | PATTA | 1.42 | 0.92 | Muvvaudaya Bhanu w/o Srimannarayana | 650 | 645 | 644 | 649, 645 | - |
| 28 | 513 | PATTA | 1.503 | 0.637 | Thokala Nagarathamma w/o Venkatappaiah | 1672,1564 | Inagallu Village | 514 | 512 | - |
| 29 | 514 | PATTA | 3.702 | 1.35 | Raavi Bramaramba W/o Muralimohan Rao | 549 550, 551, 554 | Inagallu Village | 515 | 513, 1564 | - |
| 30 | 548 | PATTA | 5.001 | 2.834 | Mannava Indira devi D/o Raavi Muralimohan rao | 589, 590 | 549, 550, 551, 554 | 547 | 553, 554 | - |
| 31 | 550 | PATTA | 0.496 | 0.042 | Podila Subbayamma w/o Ramaiah | 548 | 514 | 549 | 551 | - |
| 32 | 551 | PATTA | 0.502 | 0.478 | Podila Tanisha D/o Subbarao | 548 | 514 | 550 | 554 | - |
| 33 | 553 | PATTA | 0.753 | 0.1 | Popuri Padmavathi w/o Venkatrao | 589 | 554 | 548 | 558 | - |
| 34 | 554 | PATTA | 1.256 | 0.515 | Popuri Hemalatha w/o Srinivasa rao | 553 | 514 | 548, 551 | 558, 556, 1564 | - |
| 35 | 585 | PATTA | 2.88 | 1.128 | Chittineni Sambaiah s/o Venkata Subbaiah | 616, 617 | 586 | 603, 602 | 584 | - |
| 36 | 586 | PATTA | 1.956 | 0.727 | ManneHema w/o Sudhakar | 585 | 587 | 602 | 584, 583, 580 | - |
| 37 | 587 | PATTA | 1.011 | 0.378 | Jagarlamudi Adhiseshamma w/o Venkateswara rao | 586 | 588 | 590, 602 | 580 | - |
| 38 | 588 | PATTA | 0.969 | 0.347 | Gaduganti Anuradha w/o Sridhar | 587 | 589 | 590 | 580, 579 | - |
| 39 | 589 | PATTA | 1.938 | 0.553 | Jampani Venkatrao s/o shesaiah | 588 | 548, 553, 558, 555, 559, 560, 561, 562 | 590 | 579 | - |
| 40 | 590 | PATTA | 1.983 | 0.146 | Chennupati Saradha w/o Rangarao | 602 | 548, 547 | 591 | 587, 588, 589 | - |
| 41 | 616 | PATTA | 1.548 | 0.2 | Muddana Satish Babu s/o Vaaleswara rao | 615, 621 | 585 | 603, 614 | 617 | - |
| 42 | 617 | PATTA | 2.506 | 1.519 | Mannava Indira devi D/o Raavi Muralimohan Rao | 621, 622, 624 | 584, 585 | 616 | 618 | - |
| 43 | 621 | PATTA | 1.408 | 0.564 | Popuri Suresh Babu s/o Sankar | 631 | 616, 617 | 615 | 622 | - |
| 44 | 622 | PATTA | 0.996 | 0.99 | Muddana Pratap Kumar s/o Narasimha rao | 631 | 617 | 621 | 623, 624 | - |
| 45 | 623 | PATTA | 1.175 | 0.239 | Muddana Sandhya Rani w/o Pratap Kumar | 631 | 624 | 622 | 625 | - |
| 46 | 624 | PATTA | 1.496 | 0.078 | Muddana Pratap Kumar s/o Narasimha rao | 623 | 617, 618, 619, 620 | 622 | 625 | - |
| 47 | 631 | DONKA | 0.635 | 0.107 | DONKA | 641, 644, 645, 647, 646 | 466, 630, 628, 627, 623, 622, 621, 615, 614, 625 | 632 | 865 | - |
| 48 | 645 | PATTA | 3.025 | 0.979 | Muddana Ravisankar s/o Venkateswarlu | 649 , 412 | 631 | 644 | 648, 646 | - |
| 49 | 649 | PATTA | 1.625 | 0.057 | Sukhavasi Anuradha w/o Veerasankar rao | 651 | 645 | 650, 412 | 648, 907 | - |
| 50 | 650 | PATTA | 4.002 | 2.4 | Peravali Achchayamma w/o Ramesh Babu | 658, 665 | 412 | 644 | 651, 649 | - |
| 51 | 651 | PATTA | 1.363 | 0.335 | Sukhavasi Suresh s/o Nageswarrao | 657 | 907, 649 | 650, 658 | 652 | - |
| 52 | 656 | PATTA | 1.125 | 0.735 | Duddempudi Naveen s/o Chandrashekar rao | 709 | 657 | 658 | 715, 655 | - |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 53 | 657 | PATTA | 1.504 | 0.746 | GottipatiSuseela w/o Nageswarrao | 656 | 651 | 658 | 655, 652 | - |
| 54 | 658 | PATTA | 3.00 | 1.14 | Yerra Venkateswallu s/o Veeraiah | 707, 703 | 650 | 659, 665 | 651, 657, 656, 709 | - |
| 55 | 707 | PATTA | 1.003 | 0.038 | Sukhavasi Sambasivarao s/o Satyanarayana | 722, 723 | 709, 658 | 703, 704, 705, 706 | 708 | - |
| 56 | 708 | PATTA | 2.026 | 1.847 | Sukhavasi Purna Chandra rao s/o Sheshayya | 718, 722 | 709 | 707 | 710, 716, 717, 718 | - |
| 57 | 709 | PATTA | 1.668 | 1.397 | Sukhavasi Nageswara rao s/o Lakshmaiah | 708, 707 | 656 | 658 | 710, 715 | - |
| 58 | 710 | PATTA | 1.185 | 0.007 | SukhavasiSubbayamma w/o Sheshayya | 716 | 715 | 708, 709 | 370, 714, 713 | - |
| 59 | 716 | PATTA | 1.501 | 0.084 | Sukhavasi Ramesh babu s/o Sheshayya | 717 | 710 | 708 | 370 | - |
| 60 | 717 | PATTA | 1.599 | 0.181 | Jampani Nageswar rao s/o Veera raghavulu | 718 | 716 | 708 | 370 | - |
| 61 | 718 | PATTA | 2.005 | 0.521 | KapuBhulakshmi w/o KadiyalaAyyappa swami | 719, 720 | 717, 708 | 722 | 370 | - |
| 62 | 720 | PATTA | 1.786 | 1.354 | Nallapaneni Padmaja w/o Mohana rao | 721 | 718 | 722 | 719 | - |
| 63 | 721 | DONKA | 2.363 | 0.638 | DONKA | 226, 227, 228 | 719, 720, 722, 723, 724 | 725 | 366 | - |
| 64 | 722 | PATTA | 1.988 | 0.692 | Podapati Haritha w/o Veeraiah | 721 | 708, 707 | 723 | 720, 718 | - |
| 65 | 910 | PATTA | 1.495 | 0.202 | Davuluri Suresh babu s/o Subbarao | 235 | 234 | 242 | 221 | - |
| 66 | 939 | DONKA | 3.416 | 0.318 | DONKA | 940, 985, 986, 987, 945, 989, 988, 990, 1061 | 57, 62, 64, 65, 66, 67, 68, 1710, 262 | 938 | 35, 42 | - |
| 67 | 988 | PATTA | 2.596 | 2.527 | Ganesuni Parasuram s/o Subba rao | 991 | 939 | 1666, 990 | 989 | - |
| 68 | 989 | PATTA | 4.997 | 0.415 | Kurra Sampurna Lakshmi w/o Srinivasa rao | 991 | 939 | 988 | 945 | - |
| 69 | 990 | PATTA | 1.796 | 0.284 | Nuthalapati Venkatadri s/o Rangaiah | 1666 | 939 | 1061 | 988 | - |
| 70 | 991 | PATTA | 5.136 | 1.597 | Nuthalapati Venkatadri s/o Rangaiah | 995, 996, 997, 998 | 945, 989, 988, 1666 | 1053, 1055, 1653 | 992 | - |
| 71 | 998 | PATTA | 2.174 | 1.707 | Panguluri Krishna Phanindra s/o Subba rao | 1000, 999 | 991 | 1052, 1053 | 997 | - |
| 72 | 999 | PATTA | 1.084 | 1.084 | Gadde Kameswara rao s/o Peda Subbaiah | 1593 | 998, 1052 | 1036 | 1000 | - |
| 73 | 1000 | PATTA | 3.295 | 1.039 | Thummala Amareswari w/o Madana Mohanarao | 1593 | 998 | 999 | 1001, 997 | - |
| 74 | 1015 | DONKA | 0.614 | 0.081 | DONKA | Rajupalem village | 1012,1760, 1016,1017, 1018,1020, 1021,1023, 1028, | 1076 | 1014 | - |
| 75 | 1017 | PATTA | 1.926 | 1.289 | Nangineni Aruna w/o Sankar rao | 1015 | 1034, 1035 | 1018, 1019 | 1016 | - |
| 76 | 1018 | PATTA | 0.122 | 0.122 | Poluri Pandurangarao s/o Purushotham | 1015 | 1019 | 1020 | 1017 | - |
| 77 | 1019 | PATTA | 0.124 | 0.124 | Pinninti Nageswara rao s/o Ramaiah | 1018 | 1034 | 1020 | 1017 | - |
| 78 | 1020 | PATTA | 3.51 | 0.739 | Paritala Harika D/o Venkarao | 1015 | 1034,1033, 1032, 1031 | 1021, 1027 | 1018, 1019 | - |
| 79 | 1034 | PATTA | 1.497 | 0.77 | VasireddySureka w/o Srikanth | 1017,1019, 1020 | 1594, 1593 | 1033 | 1035 | - |
| 80 | 1035 | PATTA | 3.338 | 1.46 | Ganesuni Savitri w/o Sambasiva Rao | 1016,1017 | 1593, 1594 | 1034 | 1013 | - |
| 81 | 1036 | PATTA | 1.041 | 0.915 | Pinninti venkata Rathamma w/o Venkata Rathnam | 1593, 1594 | 998, 1052 | 1037 | 999 | - |
| 82 | 1037 | PATTA | 1.967 | 0.151 | Bojja Sirisha Rani w/o Mallikarjuna rao | 1593, 1594 | 1051, 1052 | 1038 | 1036 | - |
| 83 | 1052 | PATTA | 1.028 | 0.093 | Kommalapati Bala Nagendram s/o Srinivasa rao | 1036, 1037 | 1053, 1054 | 1051 | 998 | - |
| 84 | 1564 | PATTA | 1.503 | 0.141 | Chennupati Rangarao s/o Subba rao | 556, 554 | 513 | 554, 514 | 1672 | - |
| 85 | 1593 | DONKA | 0.388 | 0.127 | DONKA | 1010,1011, 1013,1035 | 1001,1000, 999,1036 | 1594 | 1001 | - |
| 86 | 1594 | DONKA | 0.356 | 0.032 | DONKA | 1031,1032, 1033,1035 | 1036,1037, 1038,1039, 1040,1041 | 1595 | 1593 | - |
| 87 | 1666 | PATTA | 2.996 | 1.306 | Marasu Anurupa W/o Sreedhar | 991 | 990 | 1653,1656, 1061 | 988 | - |
| Total Extent | | | | 66.618 | | | | | | |

Place : Guntur
Date: 16-07-2026.

Sd/- C.M.Saikanth Varma, I.A.S.
Collector & District Magistract
Guntur.

# వర్జీనియా పొగాకు కొనుగోళ్లు పెంచండి

- రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి
- కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టొబాకో బోర్డు చర్యలు తీసుకోవాలి
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టు బాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టొబాకో బోర్డును కోరారు. శుక్రవారం పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్, టొబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. విశ్వశ్రీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లు, రైతులకు లభిస్తున్న ధరలు, మార్కెట్ పరిస్థితులు, కొనుగోళ్ల వేగవంతంపై విస్తృతంగా సమీక్షించారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళ్ల గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని టొబాకో బోర్డును కోరారు. ముఖ్యంగా, పొగాకు కొనుగోలు సంస్థలపై సమర్థవం తమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించే లా చర్యలు చేపట్టాలని టొబాకో బోర్డు చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అలాగే, తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు కూడా నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులకు మంత్రి ఆదేశించారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో ఎఫ్‌సివి పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టొబాకో బోర్డుతో సమన్వయం చేసుకుని రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# హాస్టల్ వార్డెన్లకు పదోన్నతులు

## సర్వీస్ రూల్స్ రూపకల్పన, ఉత్తర్వులు

**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏళ్ల తరబడి పదోన్నతుల కోసం పరితపిస్తున్న బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్ 2 వార్డెన్లకు కూటమి ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ పదోన్న తులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై గ్రేడ్-2 వార్డెన్లు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సిఎం చంద్రబాబుకు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. బిసి హాస్టళ్లకు చెందిన 300 మందికిపైగా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లు ఎపిపిఎస్‌సి ద్వారా నియాకమయ్యారు. సర్వీసు రూల్స్ లేకపోవడంతో, గ్రేడ్-1 వార్డెన్‌గా పదోన్నతి పొందే అవకాశం లేకుండా పోయింది. ఇదే విషయమై 2008 నుంచి సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పదోన్నతులు కల్పించాలని ఎన్నో పర్యాయాలు ఆయా ప్రభుత్వాల దృష్టికి తీసుకొస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా తమ పదోన్న తుల కల మాత్రం తీరలేదు. ప్రమోషన్లు లేకుండానే పదవీ విరమణ చేస్తామనే ఆందోళన వారిని వెంటాడుతుండేది. ఇదే విషయమై సిఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. ప్రమోషన్ల కోసం గ్రేడ్-2 వార్డెన్లు ఎంతలా ఎదురు చూస్తున్నారో వివరించారు. ఈ నేపథ్యంలో గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్లకు పదోన్నతుల కల్పించాలని సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా సర్వీస్ రూల్స్ రూపొందిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. దీనివల్ల భవిష్యత్తులో గ్రేడ్-1 వార్డెన్లగా వారికి పదోన్నతులు కల్పించడానికి అవకాశం కలుగుతుంది. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి సీనియార్టీని పరిగణలోకి తీసుకుని పదోన్నతులు కల్పించనున్నారు. సర్వీస్ రూల్స్ రూపకల్పనతో పదోన్నతుల కల్పనలో తమకు అవకాశ ముంటుందని గ్రేడ్-2 వార్డెన్లు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. 18 ఏళ్ల నుంచి పదోన్నతులు లేకుండా గ్రేడ్-2 హాస్టల్ వార్డెన్‌గానే నిలిచిపోయిన 300 మందికిపైగా ఉద్యోగులకు ఎంతో ఉపశమనం కలిగించిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ చిరకాల కోరిక నెరవేర్చినందుకు సిఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు గ్రేడ్-2 వార్డెన్లు ధన్యవాదాలు తెలియ జేశారు. జీవితాంతం తమ కుటుంబాలు కూటమి ప్రభుత్వా నికి రుణపడి ఉంటాయని సంతోషం వెలిబుచ్చుతున్నారు.

# అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధికి కార్యాచరణ

## మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో నదీ పర్యాటక అభివృద్ధి (రివం ఫ్రంట్ డెవలప్‌మెంట్)కి ఎపి ప్రభుత్వం కార్యా చరణ చేపట్టింది. కృష్ణా నది ఒడ్డున ప్రతిపా దిత అమరావతి రివర్‌ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కోసం, అలాగే కృష్ణా పుష్కరాలు 2028కి ముందు పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేసారు. అందులో భాగంగా అమరావతి లో 27 కిలోమీటర్ల రివర్ ఫ్రంట్, 7 దీవుల అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంద న్నారు. 2028 కృష్ణా పుష్కరాల నాటికి ఉద్దండరాయునిపాలెంలో 3 కిలోమీటర్ల పైలట్ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నామన్నారు. ఇందులో భాగంగా 1 కిలోమీటర్ మేర మెరీనాను ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక, పర్యావరణ అనుకూల విధానాలతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దనున్నామని వివరించారు. అమరావతిలో చేపట్టే ఈ టూరిజం ప్రాజెక్టులపై అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) అధికారులతో మంత్రి నారాయణ శుక్రవారం సమీక్ష నిర్వహిం చారు. అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పిపిపి విధానంలో ఎడిసిఎల్ అబి వృద్ధి చేయనుంది. ఇప్పటికే టూరిజం ప్రాజెక్టు ల కోసం భూములు కేటాయించిన మిగిలిన సంస్థలు కూడా త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి నారాయణ సూచించారు. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సిఆర్‌డిఎ నిర్ణయించింది. అమరావతిలో రోడ్లు, భవనాల నిర్మాణం పూర్తయ్యేసరికి టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. సిఎం సూచనలను పరిగణనలోకి తీసు కుని పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

# ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లు

- ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం




**శ్రీకాళహస్తి, జులై 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ నిర్వహించారు. ఆలయ సాంప్రదాయాల మేరకు ధ్వజారోహణ నిర్వహించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ బికె వెంకటేశు, ఇంజనీరింగ్ అధికారులు, రాజకీయ నాయకులు హాజరయ్యారు. ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ధర్మరాజులస్వామి ఆలయ పూజారి పురుషోత్తం, సహాయకులు వేదపండితులు అర్ధగిరి, డిప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓ హేమామాలిని ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఆలయం వద్ద హోమాన్ని ఆలయ అర్చకులు పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా ఆలయంలోని ఈశాన్యంలో గల హోమ గుండంలో హోమాన్ని వెలిగించారు. అలాగే గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడ కలశాలను ఏర్పాటు చేశారు. అర్చకులు, వేదపండితుల సారథ్యంలో పూజలు నిర్వహించారు. ఉభయదారులు జూలుగంటి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పాండవ జననం, ఘట్టంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. భక్తులు సమర్పించిన చీరలు ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు. 29వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని ఇఓ బికె వెంకటేశు తెలిపారు.

# ఎపితో మా బంధం విడదీయలేనిది

- మంత్రి లోకేష్ ట్వీట్‌కు గల్లా జయదేవ్ స్పందన



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరరాజా గ్రూప్ ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభమైందని, ఈ ప్రాంతంతో తమకున్న బంధం ఎప్పటికీ ప్రత్యేకమని సంస్థ అధినేత, మాజీ ఎంపి గల్లా జయదేవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్టుకు ఆయన శుక్రవారం స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో అమరరాజా గ్రూప్ ఎపిని వీడి తెలంగాణలో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ చిత్తూరులో పుట్టిన అమరరాజా సంస్థ, గత వైసిపి ప్రభుత్వ వేధింపుల కారణంగా ఇతర రాష్ట్రాలకు విస్తరించాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. దీనికి ఎపి క్షమాపణ చెప్పాలని, సంస్థకు రాష్ట్ర ద్వారాలు, హృదయాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన తన పోస్టులో తెలిపారు. లోకేష్ పోస్టుకు గల్లా జయదేవ్ బదులిచ్చారు. "మీ ఆత్మీయ వచనాలకు, శుభాకాంక్షలకు ధన్యవాదాలు. అమరరాజా ప్రస్థానం ఆంధ్రప్రదేశ్‌లోనే మొదలైంది. ఇది మాకు ఎప్పటికీ ప్రత్యేకమే. మా మూలాలు ఇక్కడే బలంగా ఉన్నాయి. మా నిబద్ధత చెక్కుచెదరదు, భవిష్యత్తులో ఇది మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నా. మనమంతా కలిసి కొత్త అవకాశాలను సృష్టిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మిద్దాం" అని జయదేవ్ తన పోస్టులో పేర్కొన్నారు.

# 'తల్లికి వందనం' ప్రతి బిడ్డకు ఇవ్వాల్సిందే!

- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** 'తల్లికి వందనం' అమలులో చంద్రబాబు ప్రభుత్వం లబ్దిదారులకు తీరని అన్యాయం చేసిందని, కూటమి ప్రభుత్వంపై ఎపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం. బిడ్డలకు ఎగనామం" ఇదే కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సూపర్ సిక్స్ హామీ అంటూ ఆమె విమర్శించారు. అంతేకాదు గత ముఖ్యమంత్రి జగన్‌కి వారసుడు నేటి సిఎం చంద్రబాబు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. గత వైసిపి మోసాలను తు.చ తప్పకుండా పాటించడం కూటమి ప్రభుత్వ విధానమైందని మండిపడ్డారు. అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే ఇచ్చి వైసిపి ప్రభుత్వం తల్లులను పచ్చిమోసం చేసిందని వ్యాఖ్యానించారు. "నీకు 15, నీకు 15, ఎంతమంది ఉంటే అన్ని 15 వేలు అని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు చంద్రబాబు తల్లులను నయవంచన చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. కోతల రాయుడు కోతలంటూ జగన్‌ను ఎద్దేవా చేసిన చంద్రబాబే మళ్లీ కోతలకు బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని విమర్శించారు. 'తల్లికి వందనం'పై నిజంగా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 87 లక్షల మంది బిడ్డలకి ఇవ్వాల్నారు. కోతలు పెట్టకుండా ప్రతి బిడ్డకు 15 వేలు జమ చేయాలన్నారు. కొర్రీలు పెట్టకుండా మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు.

# వాంగ్‌చుక్ దీక్షపై మోడీ మౌనం వీడాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



**విజయవాడ, జులై 17 ప్రభాతవార్త ప్రతినిధి:** నీట్ పరీక్షలలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణవేత్త, శాస్త్రవేత్త, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తరఫున రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. విజయవాడ దాసరి భవన్‌లో విలేఖరుల సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ గత 20 రోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ అత్యంత కీలకమైన అంశంపై కనీసం స్పందించకపోవడం అత్యంత దారుణమని, తక్షణమే అక్కడి దీక్షా శిబిరాన్ని సందర్శించి, ఆయనతో చర్చలు జరిపి దీక్షను విరమింపజేయించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని, ఈ అవకతవకల కారణంగా దాదాపు 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడటమే కాకుండా, 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారని ఈశ్వరయ్య తెలిపారు. నీట్ అవకతవకలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పక్షాన తాము బలంగా డిమాండ్ చేస్తున్నామని ఈశ్వరయ్య స్పష్టంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, తాటిపాక మధు, దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

# మెస్సీ మ్యాజిక్ ఫైనల్లోనూ కొనసాగేనా?

## చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతున్న అర్జెంటీనా * వరుసగా రెండో కప్‌తో చరిత్ర సృష్టించే దిశగా మెస్సీ సేన




**అట్లాంటా, జులై 17:** సాకర్ వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతోంది. వరుసగా రెండో కప్ అందుకోవడంపై దృష్టి సారించింది. ఫైనల్లో యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తో తలపడనుంది. ఫైనల్లోనూ నెగ్గి చరిత్ర సాధించాలని మెస్సీ సేన పట్టుదలతో ఉంది. అట్లాంటా వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్లోనూ ఇంగ్లాండ్‌ను చివరి నిమిషాల గోల్స్‌తో అర్జెంటీనా చిత్తుచేసింది. బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు సార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించే దిశగా అర్జెంటీనా ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్లో మెస్సీని ఆపడంపైనే ప్రత్యర్థి జట్లు దృష్టి పెట్టగా, అర్జెంటీనా అదే అవకాశంగా మల్చుకుని గెలుపొందింది. వరుసగా రెండో ఫైనల్ సమరానికి సిద్ధమైంది.

**ఇంగ్లాండ్ ఆధిక్యం చాటినా..**

ఫుట్‌బాల్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన సెమీఫైనల్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో తొలిఅర్ధభాగం గోల్ లేనిగా ముగిసింది. 55వ నిమిషంలో ఆంథోనీ గోర్డాన్ ఇంగ్లాండ్‌కు మెరుపు గోల్ అందించి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. మ్యాచ్ చివరి దశకు వచ్చే వరకు కూడా అర్జెంటీనా గోల్స్ నమోదు చేయడంలో విఫలమవడంతో అందరూ ఇంగ్లాండ్ గెలుస్తుందని భావించారు. ఇంగ్లాండ్ శిబిరంలో సంబరాలు కూడా మొదలయ్యాయి. 1966 తర్వాత తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరువయ్యామని ఇంగ్లాండ్ ప్లేయర్లు కూడా అతివిశ్వాసానికి పోయారు.

**కొంపముంచిన అతి**

గోల్ కొట్టిన తర్వాత ఇంగ్లాండ్ చేసిన వ్యూహాత్మక తప్పిదమే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. రెండో గోల్ కోసం ప్రయత్నించి అర్జెంటీనాను కోలుకోలేని దెబ్బ తీయాల్సింది పోయి, ఇంగ్లాండ్ ఆటగాళ్లు డిఫెన్స్‌తో కాలయాపన చేయాలని చూశారు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్‌ను ముగించాలనే అతి జాగ్రత్తతో ఇంగ్లాండ్ ఆట బెడిసికొట్టింది. ఇక్కడే మరోసారి డిఫెండింగ్ ఛాంపియన్ అద్భుతం చేసింది.

**మెస్సీ మ్యాజిక్, మెరుపు గోల్స్**

గత మ్యాచ్‌ల్లోలాగే చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగింది. మెస్సీతో పాటు కోచ్ థామస్ టుచెల్ పన్నిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి. గోల్ వెనుకబడినప్పటికీ అర్జెంటీనా తమ ఆట తీరును మార్చలేదు. మైదానంలో తన ఆలోచనలు, వ్యూహాలతో మ్యాచ్‌ను శాసించగలనని మెస్సీ మరోసారి నిరూపించాడు. మెస్సీని గోల్స్ చేయకుండా ఆపగలిగింది కానీ, అతను మ్యాచ్‌ను నడిపించకుండా ఇంగ్లాండ్ అడ్డుకోలేక పోయింది. 85వ నిమిషంలో మెస్సీ ప్లానింగ్ తో లౌటారో ఫెర్నాండెజ్ గోల్ చేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో మెస్సీ మరో మ్యాజిక్ పాస్‌తో ఇంగ్లాండ్ డిఫెన్స్‌ను గందర గోళంలో పడేస్తూ వచ్చిన ఆ బంతిని లౌటారో మార్టినెజ్ గోల్‌గా మలిచాడు. మెస్సీ గత రెండు మ్యాచ్‌ల్లో స్వయంగా గోల్ చేయకపోయినా, సహచరులకు అసిస్ట్‌లు అందించి మ్యాచ్ డిసైడర్‌గా నిలిచాడు. అర్జెంటీనా కేవలం లియోనెల్ మెస్సీపైనే ఆధారపడే జట్టు కాదని... ఫెర్నాండెజ్, మార్టినెజ్, అల్వారెజ్ వంటి యువ ఆటగాళ్లతో కూడిన ఛాంపియన్స్ సైన్యమని గత మ్యాచ్‌లతో స్పష్టమైంది.

**ఛాంపియన్ టీమ్**


ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ తన స్థాయికి తగ్గ ఆటతీరుతో చెలరేగుతూ ఫైనల్ వరకు వచ్చింది. దాదా మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్టు ఆధిక్యం చాటినా చివరి క్షణాల్లో చెలరేగి ఛాంపియన్ ఆటతీరుతో గెలుస్తూ వస్తోంది. రౌండ్32లో కేప్ వెర్డే, ఆతర్వాత ఈజిప్ట్, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్ జట్లు అర్జెంటీనాకు గట్టిగానే ఢీకొట్టాయి. కానీ ఒత్తిడిని ఎలా జయించాలో తెలిసిన అర్జెంటీనా ప్రతిసారీ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే పునరావృతమవుతే మాత్రం అర్జెంటీనాకు రెండో కప్ ఖాయం.




# జపాన్ ఓపెన్ సెమీస్‌లో సింధు

## ఈసీజన్‌లో మూడో సెమీస్ * ప్రత్యర్థి వాకోవర్

**టోక్యో, జులై 17:** భారత ఏస్ షట్లర్ పీవీ సింధు... జపాన్ ఓపెన్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ ప్లేయర్ నోజోమి ఒకుహారతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. అయితే గాయంతో కుహార వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో తొలిసారి జపాన్ ఓపెన్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో సింధుకు ఇది మూడో సెమీఫైనల్. దీనికి ముందు మలేషియా సూపర్100, ఆస్ట్రేలియా సూపర్ 500 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్ వరకు వెళ్లింది. కాగా 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత మళ్లీ మూడేళ్లకు సూపర్ 750 ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీఫైనల్ చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ అయిన సింధు... సెమీఫైనల్లో చైనాకు చెందిన చెన్ యుఫెతో తలపడనుంది. సింధు, యు ఫై ముఖాముఖిలో 6–8 తో ఉంది. సెమీఫైనల్లో యు ఫైపై గెలుపొందితే జపాన్ ఓపెన్ లో ఫైనల్ చేరిన తొలి భారత షట్లర్‌గా సింధు నిలవనుంది. కాగా భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీకి ప్రీ క్వార్టర్ ఫైనల్లో చుక్కెదురైంది. ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ 20–22, 17–21తేడాతో గేమ్స్‌లో చైనా జోడీ చేతిలో పరాజయం పొందింది.



# విండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత

**బార్బడోస్, జులై 17:** వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ సర్ గ్యారీ సోబర్స్(89) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బార్బడోస్‌లోని తన స్వగృహంలో మృతిచెందారు. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా, అత్యంత ప్రతిభావంతుడైన క్రికెటర్‌గా సోబర్స్ పేరుగాంచారు. ఎడమచేతి వాటం పేస్‌తో పాటు ఆర్థడాక్స్, రిస్ట్‌స్పిన్ బౌలింగ్ కూడా సోబర్స్ చేయగలరు. 16వ ఏట ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించిన సోబర్స్.. 1954 నుండి 1974 మధ్య వెస్టిండీస్ తరఫున 93 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 57.78 సగటుతో 8032 పరుగులు సాధించారు. అలాగే 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టారు. 1958లో పాకిస్థాన్‌పై 365 పరుగులు చేశాడు. ఈ రికార్డును 1994లో బ్రియాన్ లారా అధిగమించాడు. కౌంటీల్లో మాల్కం నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ ఇచ్చే అత్యున్నత వార్షిక పురస్కారం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అవార్డు ఆయన గౌరవార్థం పెట్టబడింది. ఈ పురస్కారం అన్ని ఫార్మాట్లలో పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడిని అందజేస్తారు. సోబర్స్ మృతి పట్ల ఐసీసీ, బీసీసీఐతో పాటు పలువురు క్రికెటర్లు సంతాపం తెలిపారు.

# రోహిత్ రిటైర్మెంట్ పక్కానా?



**లండన్, జులై 17:** ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగే మూడో వన్డేనే హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు చివరి మ్యాచ్ కానుందని, అతని రిటైర్మెంట్ పక్కా అన్న వార్తలు మీడియాలో షికారు చేస్తున్నాయి. రోహిత్ రిటైర్మెంట్ సందర్భాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు అతని తల్లిదండ్రులు గురునాథ్ శర్మ, తల్లి పూర్ణిమ శర్మ లండన్‌కు చేరుకున్నారని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయంపై రోహిత్‌కు ముందే అవగాహన ఉందని, అందుకే తన ఫేర్‌వెల్ మ్యాచ్ సమయంలో కుటుంబ సభ్యులు స్టేడియంలో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ రోహిత్ కెరీర్‌లో ఈ పరిణామం అత్యంత భావోద్వేగంతో ఉండడం ఖాయం.

2027 వన్డే ప్రపంచ కప్ దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికలను పరిగణనలోకి ఉంచుకొని, ఇంగ్లాండ్ పర్యటన తర్వాత వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌ను ఎంపిక చేయకూడదని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రోహిత్‌కు మేనేజ్‌మెంట్ ఇప్పటికే వివరించిందని సమాచారం. 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ లో తన పేరు లేదని, ఆ టోర్నీ కోసం యువ క్రికెటర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిస్తోంది. అయితే దీనిపై అటు బీసీసీఐ నుంచి కానీ, ఇటు రోహిత్ శర్మ నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఈ ప్రచారాలకు లార్డ్స్‌లో ఆదివారం జరిగే మూడో వన్డేలో సమాధానం దొరికే ఛాన్స్ ఉంది.

# విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టిన జో రూట్



**కార్డిఫ్, జులై 17:** రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన జో రూట్..విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. ఛేజింగ్‌లో అజేయంగా 99 పరుగులతో నిలిచి రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో వన్డే లక్ష్యఛేధనలతో జో రూట్ 2వేల పరుగులకు పైగా చేసి.. అత్యధిక సగటు కలిగిన ప్లేయర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని 75 ఇన్నింగ్స్‌ల్లో 102.71 సగటుతో 2876రన్స్ చేయగా..జోరూట్ 47ఇన్నింగ్స్‌ల్లో 91.59 సగటుతో 2473 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ 105 ఇన్నింగ్స్‌ల్లో 6235 రన్స్ సాధించగా, అతని సగటు 89.07. వన్డేల్లోకి తిరిగి వచ్చిన జో రూట్... భారత్‌తో సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. తొలి వన్డేలో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండో వన్డేలోనూ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా అజేయంగా 175 రన్స్ సాధించాడు.

234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ ఆరంభంలోనే 2 వికెట్లు కోల్పోయినా, రూట్ నిలకడగా బ్యాటింగ్ చేస్తూ హ్యారీ బ్రూక్, సామ్ కరన్, జోస్ బట్లర్, విల్ జాక్స్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఇంగ్లాండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. 45వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో జో రూట్ 99 నాటౌట్‌గా నిలిచిపోయాడు. వన్డే చరిత్రలో 99 నాటౌట్‌తో అజేయంగా నిలిచిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. అలాగే భారత్‌పై 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన మూడో ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలిచాడు.




# రూ.7764 కోట్లతో లాభాల్లో జియో జోష్

**ముంబయి, జులై 17:** ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలిత్రైమాసికంలో రూ.20,946 కోట్ల నికరలాభం ఆర్జించింది. గతఏడాది 26,994కోట్లతో పోలిస్తే నికరలాభం 22శాతం తగ్గింది. గత ఏడాది తొలి ప్రత్రైమాసికంలో ఏసియన్‌పెయింట్స్‌లో రూ.8924కోట్ల రిలయన్స్ తన వాటాలు విక్రయించడంవల్ల వన్‌టైమ్ లబ్ధికింద లాభంలో వృద్ధిని చూపింది. ఆయిల్‌టు కెమికల్స్, రిటైల్, డిజిటల్ వ్యాపారాలు రాణించడంతో మెరుగైన ఫలితాలు కంపెనీ ప్రకటించింది.కంపెనీ రాబడులు 25శాతం వృద్ధిచెంది రూ.2.48 లక్షలకోట్లనుంచి 3.11లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ డిజిటల్ విభాగం జియో ఈసారి భారీ లాభాలునమోదుచేసింది.గతఏడాదితోపోలిస్తే 9శాతం వృద్ధితో రూ.7764 కోట్లు ఆర్జించింది. 12శాతం వృద్ధితో రూ.39,173 కోట్లు రాబడులు సాధించింది.సమీక్షా త్రైమాసికంలో ప్రతి కస్టమరునుంచి సగటు ఆదాయం రూ.215.6కి పెరిగితే సగటు డేటా వినియోగం నెలకు 43.7 జిబికి చేరిందని కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలోనే కంపెనీ 89 లక్షలమంది కొత్త చందాదారులను చేర్చుకోగలిగింది. జియో ఫైనాన్షియల్స్ షేర్లు ఇంట్రాడేలో ఆరుశాతంపెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి, జులై 17:** మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ శుక్రవారం దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లు నమోదవడంతో పాటు టెక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం మార్కెట్లకు ఊతమిచ్చింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికఫలితాలపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా భారీ షేర్లలో కొనుగోళ్లను పెంచాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగియడం వల్ల లాభాలు ప్రధానంగా లార్జ్‌క్యాప్ షేర్లకే పరిమితమైనట్లు స్పష్టమైంది.ఎస్అండ్‌పీ బీఎస్‌ఈ సెన్సెక్స్ 964.58పాయింట్లు పెరిగి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 261.55పాయింట్లు ఎగసి 24,334.30వద్ద స్థిరపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 2.52 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.55 శాతం లాభపడి నిఫ్టీ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. విస్తృత మార్కెట్ బలహీనమేబీఎస్‌ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.19 శాతం క్షీణించింది. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం పడిపోయాయి. బీఎస్‌ఈలో 1,722 షేర్లు లాభపడగా, 2,500 షేర్లు నష్టపోయాయి. 193 షేర్లు మార్పులేకుండా ముగిశాయి.రూపాయి, బంగారం, ముడి చమురువిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి రేటున్న రూపాయి విలువ గత ముగింపు 96.4200తో పోలిస్తే 96.2800 వద్ద ట్రేడైంది.ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.24 శాతం పెరిగి రూ.1,40,687 వద్దకు చేరాయి.అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.66 డాలర్లు (1.97 శాతం) పెరిగి 85.89 డాలర్లకు చేరుకుంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు 6.55 శాతం ఎగిసింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.99 శాతం లాభపడింది. తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.830 కోట్లకు పెరిగింది. టెక్ మహీంద్రా 3.96 శాతం ఎగసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ స్థిరమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. విప్రో షేరు 1.04 శాతం పడిపోయింది. కంపెనీ నికర లాభం 4.69 శాతం తగ్గి రూ.3,356.3 కోట్లుగా నమోదైంది.

అమల్ షేరు బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది.సియట్ షేరు 7.28 శాతం క్షీణించింది. వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ షేరు 6.68 శాతం పడిపోయింది. ఇండోబెల్ ఇన్సులేషన్స్ షేరు 14.82 శాతం ఎగిసింది. సుందరం బ్రేక్ లైనింగ్స్ నుంచి మొత్తం రూ.14.75 కోట్ల విలువైన నాలుగు దేశీయ ఆర్డర్లు పొందినట్లు కంపెనీ వెల్లడించింది. పాలీక్యాబ్ ఇండియా షేరు 3.99 శాతం క్షీణించింది. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు తొలి రోజే మంచి స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 4:36 గంటల నాటికి ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35 లక్షల షేర్లకు గాను 92.02 లక్షల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 1.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగియనుంది. ఒక్కో షేరు ధర బ్యాండ్‌ను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.

# రూ.12వేల కోట్ల నిధుల సమీకరణకు ఎన్టీపీసీ



**న్యూఢిల్లీ, జులై 17:** ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ రూ.12వేల కోట్ల వరకు నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనను ఈ నెల 24న జరిగే బోర్డు సమావేశంలో పరిశీలించనుంది. ఈ మేరకు సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. జూన్ 30 ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను కూడా ఆడిట్ కమిటీ సమీక్ష అనంతరం ఇదే సమావేశంలో బోర్డు ఆమోదించనుంది. నిధుల సమీకరణలో భాగంగా భద్రత కలిగిన లేదా భద్రతలేని, రీడీమ్ చేయగల, పన్ను విధించే లేదా పన్ను మినహాయింపు కలిగిన, క్యుములేటివ్ లేదా నాన్‌క్యుములేటివ్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయాలని సంస్థ ప్రతిపాదించింది. మొత్తం సమీకరణ పరిమితి రూ.12వేల కోట్ల వరకు ఉండనుంది. ఈ ప్రతిపాదనకు కంపెనీ రానున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదం అవసరమని ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉన్న ఎన్టీపీసీ ప్రస్తుతం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారీ పెట్టుబడులు పెడుతున్నందున మూలధన అవసరాలకోసం ఈ నిధుల సమీకరణ చేపడుతోంది.

ఈ ఏడాది ప్రారంభంలో, విద్యుత్ గ్రిడ్‌కు మరింత సౌలభ్యం కల్పించేందుకు కేవలం 25 శాతం లోడ్‌తో కూడా పనిచేసే సబ్‌క్రిటికల్ బొగ్గు ఆధారిత విద్యుత్ యూనిట్లను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. జలవిద్యుత్, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ సామర్థ్యం తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రిడ్ సమతుల్యత బాధ్యత ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపైనే ఉందని కంపెనీ పేర్కొంది. ఎన్టీపీసీకి చెందిన మొత్తం థర్మల్ విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో కూడా కనిష్ఠంగా 55 శాతం లోడ్‌తో పనిచేసే సాంకేతిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, గత మే నెలలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.ఐదువేల కోట్ల వరకు ఎన్‌సీడీల ద్వారా నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది.

డేటా సెంటర్ల్స్తో కలిసి సంయుక్త సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నాలుగో త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 15.5 శాతం తగ్గి రూ.197 కోట్లకు చేరగా, ఆదాయం మాత్రం 46.7 శాతం పెరిగి రూ.912.6 కోట్లకు చేరింది.ఇక నిధుల సమీకరణ ప్రతిపాదన ప్రకటనకు ముందు, ఎన్టీపీసీ షేరు ఎన్ఎస్ఈలో 0.16 శాతం క్షీణించి రూ.341.90 వద్ద ముగిసింది.




# ఫెడరల్ బ్యాంకు లాభాలు రూ.1177 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికరలాభాన్ని పెంచుకోవడంతో బ్యాంక్ భవిష్యత్ రుణ వృద్ధి, నికర వడ్డీ మార్జిను, ప్రొవిజనింగ్ ధోరణి, యాజమాన్యం ఇచ్చిన మార్గదర్శకత్వంపై పెట్టుబడిదారులు దృష్టిసారించారు.ఎన్ఎస్ఈలో ఫెడరల్ బ్యాంక్ షేరుధర రూ.326.60 వద్ద గత ముగింపుతో పోలిస్తే దాదాపు 5 శాతం పెరిగి రూ.341.50 వద్ద ట్రేడైంది. జూన్ త్రైమాసికంలో ఫెడరల్ బ్యాంక్ రూ.1,177 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.862 కోట్లతో పోలిస్తే ఇది 36.6 శాతం వృద్ధి.ఎన్ఐఐ అంచనాలను మించిబ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 26.1 శాతం పెరిగి 2,946 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,337 కోట్లు. మార్కెట్ అంచనా రూ.2,851 కోట్లు కాగా, బ్యాంక్ దానిని అధిగమించింది. ప్రొవిజన్లు తగ్గింపు బ్యాంక్ ప్రొవిజన్లను గత ఏడాది రూ.400 కోట్ల నుంచి రూ.317 కోట్లకు తగ్గించింది. మరోవైపు పన్ను వ్యయం రూ.294.4 కోట్ల నుంచి రూ.402.7 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.62 శాతం నుంచి 1.52 శాతానికి తగ్గింది.నెట్ ఎన్‌పీఏ నిష్పత్తి 0.20 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ల తగ్గింపు, ఎన్‌పీఏ నిష్పత్తుల మెరుగుదల బ్యాంక్ రుణ బుక్ నాణ్యత బలపడుతున్నట్లు సూచిస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫెడరల్ బ్యాంక్ షేర్లు గత 12 నెలల్లో 61 శాతానికి పైగా లాభపడ్డాయి.ఈ ఏడాది ఇప్పటివరకు 28 శాతానికి పైగా పెరిగాయి.

# ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసిక లాభం 26.6 పెరుగుదల




**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికర లాభం 26.6 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.200 కోట్లుగా ఉంది.బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,654 కోట్లకు చేరుకుంది. నిర్వహణలాభాలు 31.3శాతం పెరిగి రూ.923 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.703 కోట్లుగా నమోదైంది. బ్యాంక్ ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన రూ.442 కోట్ల నుంచి రూ.599 కోట్లకు పెరిగాయి.

త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే గత త్రైమాసికంలోని రూ.678 కోట్లతో పోలిస్తే తగ్గాయి. ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పిఎ గత త్రైమాసికంలోని 1.45 శాతం నుంచి 1.30 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఎ 0.39 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మాత్రం 4.41 శాతం నుంచి 4.13 శాతానికి తగ్గింది. అంటే 28 బేసిస్ పాయింట్లు క్షీణించింది. బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా రూ.10వేల కోట్ల వరకు నిధులు సమీకరించేం దుకు ఆమోదం తెలిపింది. అలాగే మొత్తం రుణ పరిమితిని రూ.40,000 కోట్ల వరకు పెంచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రతినిధులకు బోర్డులో స్థానంఎమిరేట్స్ ఎన్‌బీడీ కొనుగోలు ప్రక్రియ తర్వాత ఎన్బీడీ ప్రతినిధులను బ్యాంక్ బోర్డులో నియమించాలని ప్రతిపాదించింది. ఇందులో సూర్యనారాయణన్ సుబ్రహ్మణియన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా, షేన్ కీత్ నెల్సన్, పాట్రిక్ జాన్ సుల్లివన్‌లను నాన్‌ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమించనున్నట్లు వెల్లడించింది.




# పూనావాలా ఫిన్‌కార్ప్ నికరలాభం రూ.308 కోట్లు

**ముంబై, జులై 17:** పూనావాలా ఫిన్‌కార్ప్ తొలి త్రైమాసికం ఆదాయంలో బలమైన వృద్ధి, మార్జిన్ల మెరుగుదల, ఆస్తుల నాణ్యత స్థిరంగా కొనసాగడం వల్ల కంపెనీ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరిగింది. రూ.308 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.62.6కోట్లు మాత్రమే. వరుస త్రైమాసిక ప్రాతిపదికన కూడా మార్చి త్రైమాసికంలోని రూ.255 కోట్ల నుంచి లాభం పెరిగింది.కంపెనీ మొత్తం ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 77.8శాతం పెరిగి 2,337 కోట్లకు చేరుకుంది.గతఏడాది ఇదే కాలంలో ఇది 1,314 కోట్లు. 2026 జూన్ 30నాటికి కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 67,054 కోట్లుగా నమోదైంది. నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ వరుస త్రైమాసికంతో పోలిస్తే 10.9 శాతం పెరిగి రూ.1,415 కోట్లకు చేరుకుంది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ కూడా 9.05 శాతం నుంచి 9.10శాతానికి మెరుగుపడింది. ప్రీప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 12.9 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరుకుంది. లాభదాయకత సూచికల్లోనూ కంపెనీ పురోగతి సాధించింది. రిటర్న్ ఆన్ అసెట్స్ గత త్రైమాసికంలోని 1.81 శాతం నుంచి 1.98 శాతానికి పెరగగా, గతఏడాది ఇదేకాలంలో ఇది0.68శాతంగాఉంది. ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.44శాతం నుంచి 1.37 శాతానికి,నెట్ నిరర్థక ఆస్తులు0.74శాతం నుంచి 0.70శాతానికి తగ్గాయి.కంపెనీ రుణ పుస్తకంలో స్టేజ్1 ఆస్తుల వాటా 97.6 శాతానికి పెరిగింది. కంపెనీ సెక్యూర్డ్ అన్‌సెక్యూర్డ్ రుణాల నిష్పత్తి 53:47గా కొనసాగింది. పూనావాలా ఫిన్‌కార్ప్ మూలధన పరంగా కూడా బలమైన స్థితిలో ఉంది. కంపెనీ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.46 శాతం, జూన్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.4,012 కోట్ల లిక్విడిటీబఫర్ ఉంది.రుణాల సమీకరణ వ్యయం 7.72 శాతానికి చేరుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# పెంటపాడు ఎంఈవో కార్యాలయం మూసివేత..

- విద్యా సేవలకు అంతరాయం
- సిబ్బంది గైర్హాజరు.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో, జూలై 17:** పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) కార్యాలయం శుక్రవారం పని వేళల్లో సిబ్బంది ఎవరూ లేకుండా మూసివేసారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిరాశతో వెనుదిరగాల్సి వచ్చిందని సమాచారం. కార్యాలయంలో కనీసం ఒక ఉద్యోగి కూడా అందుబాటులో లేకపోవడంతో విద్యాశాఖకు సంబంధించిన పరిపాలనా సేవలకు అంతరాయం ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎందుకు మూసివేయబడింది, సిబ్బంది ఎక్కడ ఉన్నారనే విషయంపై అక్కడ ఎలాంటి సమాచారం ప్రదర్శించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమైంది. స్థానికుల కథనం ప్రకారం, పెంటపాడు మండల విద్యాశాఖ అధికారికి గతంలోనూ విధి నిర్వహణకు సంబంధించి పలు విమర్శలు వచ్చాయి. అలాగే ఇటీవల ఆయనపై విధి నిర్వహణలో మద్యం సేవించేరనే ఆరోపణలు వెలువడ్డాయి. అయితే ఆ ఆరోపణలపై ఎంఈఓ శ్రీనివాస్ పై విచారణ జరిపారని తెలిసింది. అయితే అధికారికంగా ఏ చర్యలు తీసుకున్నారనే విషయం స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కార్యాలయం సిబ్బంది లేక మూసివేయబడటం మరోసారి విద్యాశాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. పైగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇలాంటి నిర్లక్ష్య వైఖరి పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు పనివేళల్లో అందుబాటులో ఉండేలా జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, కార్యాలయం మూసివేతకు గల కారణాలను వెల్లడించడంతో పాటు, వాస్తవాలు నిర్ధారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ ను ఫోన్ లో వివరణ కోరగా తను ఫీల్డులో ఉన్నానని, మిగతా సిబ్బంది వచ్చి ఉంటారని తెలిపారు. నలుగురు సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ హాజరు చూపిస్తున్న కార్యాలయంలో ఒక్కరూ లేకపోవడం పట్ల విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.






పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## డాక్టర్ పీఎన్ఎస్ కిరణ్ ఛారిటబుల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం




**తణుకు, జూలై 17 ( ప్రభాత వార్త)** డాక్టర్ పీఎన్ఎస్ కిరణ్ ఛారిటబుల్ ఫౌండేషన్ దివ్యాంగులకు అందిస్తున్న చేయూత, ఉపాధి, సహకారం అజరామజరమని పట్టణానికి చెందిన వైద్యులు డాక్టర్ సింధూరి, డాక్టర్ శ్రీవాణి అన్నారు. ఫౌండేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక దానేశ్వరి ఆటోమొబైల్ భవనంలో మానసిక దివ్యాంగుల సౌకర్యార్థం నిర్వహించనున్న సేవలకు సంబంధించి త్రణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ఏదో చేయాలనే తపనతో ఫౌండేషన్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ బొల్లా చేస్తున్న ఆలోచనలు ఆలోచింపచేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా త్రణం పేరుతో మానసిక దివ్యాంగ బాలికలు, మహిళలకు ఏడాదికి సరిపడా శానిటరీ నాప్‌కీన్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటివరకు దివ్యాంగులకు అందించే సేవల్లో భాగంగా వీల్‌చైర్స్, ట్రైసైకిళ్లు, ద్విచక్ర వాహనాలు, డీడీలతోపాటు ఉపాధి కల్పించే కార్యక్రమంలో భాగంగా కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలు ఏర్పాటుచేసి ఇచ్చారని తాజాగా మానసిక దివ్యాంగ మహిళలకు శానిటరీ నాప్‌కీన్స్ అందించేందుకు ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. ఫౌండేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు కాంచన మాట్లాడుతూ మానసిక దివ్యాంగులు రుతుచక్ర సమయంలో ఎంతో దయనీయ పరిస్థితిలో ఉంటున్నారని ఏం జరుగుతుందో తెలియక, కొన్ని ఇళ్లలో పట్టించుకునే వారులేక ఇబ్బందులు పడుతున్నారని అది గమనించి ఈ కార్యక్రమానికి త్రణం పేరుతో తెరతీసినట్లు వివరించారు. అనంతరం మొదటి రోజున పైలట్ ప్రారంభంగా కొమరవరం, అయినపర్రు, పెరవలి, పాలంగి ప్రాంతాల్లోని 8 మంది మానసిక దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఏడాదికి సరిపడా శానిటరీ నాప్‌కీన్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సతీష్‌కుమార్ బొల్లా, సెక్రటరీ వేంద్ర లక్ష్మణ్, మహిళా విభాగం సెక్రటరీ నాగళ్ల పుష్ప, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పుట్టా విజయశ్రీ, అడ్డగర్ల వెంకటేశ్వరరావు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# 2027 మార్చి కల్లా రెవెన్యూ సంస్థలన్నీ పరిష్కరించాలి


## మంత్రి ప్రజా దర్బార్ కు విశేష స్పందన



**ముసునూరు,జూలై 17 ప్రభాతవార్త:** ముసునూరు మండలం వేల్పుచర్ల గ్రామ సచివాలయం దగ్గర మంత్రి పార్థసారథి నిర్వహించిన ప్రజా దర్బారుకు శుక్రవారం విశేష స్పందన లభించింది. ఫిర్యాదులన్నీ ఒక్కొక్కటి పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజాదర్బార్లో మొత్తం 57 ఫిర్యాదులు రాగా వాటిలో రెవిన్యూ 15 రాగా పంచాయతీరాజ్ 20 ఆర్ బి, 8 డ్రైనేజీ సమస్యలు 7 హౌసింగ్, 4 విద్యుత్ ,3 హోమ్ డిపార్ట్మెంట్, 2 అగ్రికల్చర్, 1 పలు సమస్యలు మంత్రివ? దృష్టికి రాగా కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం కాగా మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా కాట్రేనిపాడు గ్రామానికి చెందిన సొంగా ఏసు ట్రైసైకిల్ ఒకటి కావాలని అడుగుగా తక్షణమే రేపు అందించాలని తమ సిబ్బందికి ఆదేశించారు. ముసునూరు గ్రామానికి చెందిన కొంతమంది పింఛన్లు అందించాలని కోరిగా వీలైనంత త్వరలో అందిస్తామని మంత్రిపేర్కొన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ మాకు గతంలో రేషన్ కార్డు ఉందని ఇప్పుడు లేదని, రేషన్ కార్డు ఇప్పించమని కోరగా సావధానంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరలో సమస్య పరిష్కరించి కార్డు వచ్చే ఏర్పాటు చేస్తానని అన్నారు. బి, శ్రీను తమ పొలానికి సంబంధించిన సమస్యను పరిష్కారం చేయమని కోరగా వెంటనే అధికారులు ఆదేశించారు. గోపవరం గ్రామానికి చెందిన కే. నాగరాజు గొర్రెల పెంపకానికి తమకు సుమారు,రూ.10 లక్షల రుణాన్ని ఇప్పించవలసిందిగా కోరగా త్వరలో ఇచ్చే ఏర్పాట్లు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.పి ,రమాదేవి మాట్లాడుతూ తమ పొలానికి వెళ్లే సరిహద్దు దారిలో మురళి అనే రైతుకు మాకు కొన్ని సమస్యలు ఉన్నాయని పరిష్కరించమని కోరగా మంత్రి కోర్టు పరిధిలో ఉన్నదని తీర్పు వచ్చేవరకు అధికారులు స్పందించరని స్థలానికి వెళ్లి దారి క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి నివేదిక అందించాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించిన మంత్రివర్యులు. తల్లికి వందనం అందడం లేదని ఒక మహిళ కోరగా టెక్నికల్ సమస్యలు వివిధ కారణాలవల్ల తల్లికి వందన పథకం అందలేదని అధికారులు జవాబు ఇవ్వగా వెంటనే సమస్యను పరిష్కరించి తల్లికి వందనం నగదు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎం,కనకదుర్గ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి పాస్ పుస్తకం గురించి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇప్పటికి రాలేదని ఫిర్యాదు ఇవ్వగా వెంటనే రెవిన్యూ అధికారులను పిలిపించి త్వరలో పాస్ పుస్తకం ఇచ్చి రేపటికల్లా అడంగల్లో ఎక్కించాలని అధికారులు ఆదేశించిన మంత్రివర్యులు. ఇలా నేరుగా ప్రజల్లో మమేకమై వారు చెప్పిన సమస్యలను క్షుణ్ణంగా ఆలకించి పరిశీలించి వెంటనే అధికారులు ఆదేశిస్తున్న మంత్రి తీరు చూసి ప్రజలు తమ హర్షాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శాసనసభ్యులను, మంత్రి ను మునుపెన్నడూ చూడలేదని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ మండల అభివృద్ధి అధికారి సిబ్బంది, ఇతర ప్రభుత్వ అధికారులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి రఘు, కూటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం బార్‌కు 31న ఎన్నికలు

### 23న నామినేషన్ల స్వీకరణ - ఎన్నికల అధికారిగా ఎన్ కుమార్ రత్నం



**నరసాపురం జులై 17 ప్రభాతవార్త** నరసాపురం బార్ అసోసియేషన్ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. గురువారం ఈ మేరకు ఎన్నికల అధికారిగా నక్కా కుమార్ రత్నం ను బార్ అసోసియేషన్ నియమించింది. ఎన్నికలకు సంబంధించి ఆయన మీడియాకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈనెల 23న నామినేషన్ల స్వీకరణ 25న పరిశీలన 27న ఉపసంహరణ ఉంటాయని ఎన్నికల అధికారి తెలిపారు. 30% మహిళా న్యాయవాదులకు రిజర్వేషన్ ఉన్నది. ఎన్నికలను ఈనెల 31వ తేదీన నిర్వహిస్తారు. ఉదయం 10 టూ 5 గంటల మధ్యలో బార్ అసోసియేషన్ లో సభ్యత్వం కలిగి అధికృత గుర్తింపు కార్డు చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. సభ్యులంతా పూర్తి శాతం ఓటింగ్ లో పాల్గొనాలని అన్నారు. సహాయ ఎన్నికల అధికారిగా కొమ్ముల (బుజ్జి) నారాయణమూర్తిని నియమించారు. నరసాపురం బార్ లో దాదాపు 200 మంది పైగా సభ్యులు ఉన్నారు.

# సార్... మా కడుపు కొట్టకండి

### రామరాజుకు వినతిపత్రం ఇచ్చిన దస్తావేజు లేఖరులు



**నరసాపురం జులై 17 ప్రభాతవార్త** నరసాపురం మొగల్తూరు దస్తావేజుల లేఖర్ల సంయుక్తంగా శుక్రవారం ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా సంఘం తరపున టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు కి వినతి పత్రం అందజేశారు. 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిరవధికంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ 11 రోజులు దస్తావేజులు రాసేది లేదని అందుకు సంబంధించిన మిగతా వర్క్ కూడా చేయబోమని రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. తాతల తండ్రులు నుంచి వస్తున్న వృత్తిని ప్రైవేటుపరం చేసి అటు ప్రజలకు మాకు కూడా ఇబ్బందులు తేవద్దని కోరారు. కుటుంబాలతో ఉన్నాం పిల్లా పాపలను చదివించుకుంటున్నాం కనీసం ప్రభుత్వం నుంచి ఏనాడు ఎలాంటి సహకారం కోరలేదు దయచేసి మా కడుపు కొట్టకండి అని విన్నవించారు. ప్రభుత్వం దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి 396 జీవో విడుదల చేసినందున తమ వృత్తికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. తమ వృత్తిని కుటుంబాలను కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని రామరాజును కోరారు. నరసాపురం మొగల్తూరు లేఖర్ల సంఘం నాయకులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయం వద్ద తొలుత నినాదాలు చేశారు. టిడిపి నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ కె పద్మ తదితరులకు సమస్యను వివరించారు. నరసాపురం సంఘ అధ్యక్షులు జిల్లా సిఐటియు నాయకులు తెలగంశెట్టి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కోయ చింతారావు ఉపాధ్యక్షులు కొప్పాడ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి వాసా ఈశ్వరరావు ట్రెజరర్ దిడ్ల నాగరాజు అంజూరి చెన్నారావు కట్టకంశెట్టి రామచంద్రరావు టి వెంకట రమణ మొగల్తూరు సంఘ అధ్యక్షులు కె వెంకటేశ్వరరావు కడలి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## ప్రముఖ నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు తనికెళ్ల భరణి



**తాడేపల్లిగూడెం జులై 17 (ప్రభాతవార్త)** తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని లోటస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన భావి భారత పౌరులతో మాటామంతీ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు తనికెళ్ల భరణి హాజరై 10, 11, 12వ తరగతి విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, ఆరోగ్యంపై శ్రద్ధ, సమయపాలన అనే మూడు విలువలను తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, నిరంతర శ్రమ, పట్టుదల, మంచి అలవాట్లతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి వెనుక తల్లిదండ్రుల అపారమైన ప్రేమ, ఎన్నో త్యాగాలు, కష్టాలు ఉంటాయని గుర్తు చేసిన ఆయన, వారి ఆశలను నిలబెట్టే విధంగా చదువులోనూ, జీవితంలోనూ రాణించాలని కోరారు. తల్లిదండ్రులను ఎన్నడూ బాధపెట్టకుండా, వారు గర్వపడే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తనికెళ్ల భరణి వంటి ప్రముఖులు పాఠశాలకు రావడం విద్యార్థులకు అరుదైన అవకాశమని కొనియాడారు. ఆయన అందించిన స్ఫూర్తి, విలువలు విద్యార్థుల జీవితాంతం మార్గదర్శకంగా నిలవాలని , తనికెళ్ల భరణి ఆకాంక్షించినట్లుగానే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవిప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు విలువైన సందేశాలు అందించిన తనికెళ్ల భరణికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, విలువలను, లక్ష్యసాధనపై దృఢ సంకల్పాన్ని పెంపొందిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తనికెళ్ల భరణి సందేశాలను ఆసక్తిగా ఆలకించారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# తొలిసారిగా 'స్టేట్ ఐకాన్స్ అవార్డ్స్--2026'

### ఆగస్టు 8న విజయవాడ హయత్ ప్లేస్‌లో ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం

**నూజివీడు, జూలై 16 ప్రభాతవార్త:** సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన ప్రతిభావంతులను గుర్తించి ఘనంగా సత్కరించేందుకు గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో "స్టేట్ ఐకాన్స్ అవార్డ్స్--2026" కార్యక్రమాన్ని తొలిసారిగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు చైతన్య జంగా, ప్రధాన కార్యదర్శి జయా పటేరియా నూజివీడులో వెల్లడించారు. శుక్రవారం గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆగస్టు 8 (శనివారం) సాయంత్రం 6 గంటలకు నగరంలోని హయత్ ప్లేస్ హోటల్‌లో ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, వ్యాపారం, కళలు, సాహిత్యం, సాంస్కృతికం, మీడియా, సామాజిక సేవ, క్రీడలు, యువజన సేవ, మహిళా సాధికారత తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులను ఎంపిక చేసి స్టేట్ ఐకాన్స్ అవార్డ్స్--2026 తో ఘనంగా సత్కరించనున్నట్లు వెల్లడించారు.ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలోని ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడం, సమాజ సేవలో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులకు తగిన గుర్తింపు కల్పించడం, యువతకు స్ఫూర్తినిచ్చే విజయగాథలను సమాజానికి అందించడం అని నిర్వాహకులు పేర్కొన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధి, రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో చేస్తున్న కృషికి ప్రేరణగా, అమరావతి ప్రాంతానికి మరింత ఖ్యాతి తీసుకురావాలనే సంకల్పంతో ఈ ప్రతిష్టాత్మక "స్టేట్ ఐకాన్స్ అవార్డ్స్--2026" కార్యక్రమాన్ని అమరావతి ప్రధాన కేంద్రం అయిన విజయవాడలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు అమరావతి బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ అవార్డులను రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి విస్తరించి అత్యంత విశ్వసనీయమైన గౌరవ పురస్కారంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గ్లోబల్ ఐకాన్స్ ఫోరం సొసైటీ ఉపాధ్యక్షుడు మిత్తాన ఈశ్వర్, జాయింట్ సెక్రటరీ కోడె చైతన్య, ట్రెజరర్ ఆర్.వి. అప్పారావు, ఈ.సీ.సభ్యులు డా. నవీన్, ఎం. ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం విజయవంతం

- ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.
- శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు.
- జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ



**భీమవరం జులై 17 ప్రభాతవార్త** నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు విడతలుగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం భీమవరం, మునిసిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన నాలుగో విడత నియోజకవర్గ స్థాయి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుంచి ప్రజల ముంగిటకే పాలనను తీసుకువచ్చిందని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక నియోజకవర్గ స్థాయి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు. సామాన్యునికి కూడా న్యాయం జరిగే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి భీమవరం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలకు క్షేత్రస్థాయిలో వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం అందించే అవకాశం కలుగుతోందన్నారు. ఒక నెలలో నాలుగు వారాల పాటు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ అర్జీలను స్వీకరించడంతోపాటు వాటిని పరిష్కరించడం ఎంతో ముఖ్యమని అన్నారు. నియోజకవర్గ స్థాయిలోనే జిల్లా స్థాయి అధికారులు అందుబాటులో ఉండి అర్జీలను స్వీకరించడం వల్ల ప్రజలకు సమయం, శ్రమ ఆదా అవుతాయన్నారు. నాల్గవ విడతకు వచ్చిన ప్రతి ఒక్క అర్జీని ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నాలుగు వారాల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. పరిష్కారం సాధ్యం కాని అంశాలపై సంబంధిత అర్జీదారులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆదేశించారు. భీమవరం నియోజకవర్గంలో నాలుగు వారాలుగా వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నేడు నిర్వహించిన నాలుగో విడత పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 34 ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. వీటిలో భీమవరం అర్బన్ నుంచి 25, భీమవరం రూరల్ నుంచి 5, వీరవాసరం మండలం నుంచి 4 అర్జీలు అందినట్లు వివరించారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు,రేషన్ కార్డులు, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు,తదితర అంశాలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. అర్జీలను పరిశీలించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముగింపు చేయరాదని అధికారులకు సూచించారు. తమ పరిధిలో లేని అంశాలపై అర్జీదారులకు స్పష్టమైన సమాచారం అందించి, అవసరమైతే ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు.పీజీఆర్ఎస్‌లో ప్రజల నుండి వచ్చిన కొన్ని అర్జీలు :- వీరవాసరం మండలం బొబ్బనపల్లి గ్రామం చెందిన తన్నీడి రామకృష్ణ ఆర్ అండ్ బి స్థలము ఆక్రమించుకుని బాత్రూం నిర్మించారు పరిశీలించి అక్రమ కట్టడాన్ని తొలగించాలని మోపిదేవి స్వామి నాయుడు ఫిర్యాదు చేశారు. భీమవరం పట్టణం 21వ వార్డుకు చెందిన అబ్దుల్ బాజీద్ చేసుకున్న దరఖాస్తు, రెండు సంవత్సరముల క్రితం తన భార్య బేగం అబ్దుల్ మోమీనాబేగం చనిపోయారాని ఆమె పేరున ఉన్న డిట్కో గృహమును తన పేరును మార్చాలని కోరారు. భీమవరం మున్సిపాలిటీ మెంటే వారి తోట స్మశాన వాటిక సమీపంలో నివాసాలు ఉంటున్న ఎం అన్నమ్మ, పి.అన్నపూర్ణ, టీ.యాకోబు, సి.వెంకటేశ్వరరావు, బి.ముసలయ్య, తదితరులు,30 కుటుంబలుకు పైగా ఏళ్ల తరబడి నివాసములు ఉంటున్నాము త్రాగునీరు సదుపాయము లేక చిన్నపిల్లలతో ఇబ్బందులు పడుచున్నాము మంచినీటి సదుపాయం కల్పించాలని ఫిర్యాదు చేశారు.వీరవాసరం మండలం తమ్మినీడి వారి పాలెం గ్రామానికి చెందిన తమ్మినీడి పూజిత, నాకు తోలేరు గ్రామ పరిధిలో ఉన్న వ్యవసాయ భూమికి సంబంధించి భూమి పన్ను కట్టించుకోమని విఆర్ఓ ను అడుగుగా నెల రోజులు గా కాలయాపన చేస్తున్నారు ఎన్నిసార్లు అడిగిన సరైన సమాధానం చెప్పడం లేదు అని వారి భూమికి పన్ను పకట్టించుకుని సత్వర న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్‌డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, భీమవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ.అప్పారావు, మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ. రాంబాబు, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, వ్యవసాయ శాఖ జేడి జెడ్ వెంకటేశ్వర్లు, సీపీఓ కె.శివపార్వతి, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా కార్మికశాఖ అధికారి ఏ.లక్ష్మి, ఐసీడీఎస్ పీడీ డి.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.అరుణకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో వెంకటరెడ్డి మృతి



**జంగారెడ్డిగూడెం జులై 17 ప్రభాత వార్త** జంగారెడ్డిగూడెం మండలం వెంకట రామానుజపురం లో విద్యుత్ ఘాతంతో ఒకరు మృతి చెందారు. గ్రామానికి చెందిన ముప్పిడి వెంకటరెడ్డి (40) అనే వ్యక్తి ఉదయం పామాయిల్ తోటలో గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆయనను జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య మౌనిక, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన నాయకర్



**నరసాపురం జూలై 17 ప్రభాతవార్త** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా, హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు నాయకర్ ఆకాంక్షించారు.

# బాల్యవాహాలను నిరోధించండి



అత్తిలి జులై 17( ప్రభాతవార్త )గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా బాలిక సంరక్షణ కమిటీ వారు పర్యవేక్షించాలని ఐసిడిఎస్ తిరుపతిపురం సెక్టార్ పర్యవేక్షకురాలు ఎం శ్రీదేవి కోరారు. అత్తిలి మండలం ఉర దా ళ్ల పాలెం లో చైల్డ్ మొనాటరింగ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ సమావేశం నిర్వహించారు. వనరబుల్ చిల్డ్రన్స్ గ్రామంలో ఉంటే వారిని గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు. బాల కార్మికులు ఉంటే గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. గ్రామ కార్యదర్శి కె సూర్య మణికంఠ బాబు, విఆర్వో ఆర్ లీలా మోహన్, ఎమ్మెస్ కే కె జానకి దేవి, ఉపాధ్యాయురాలు ఎం స్వాతి, అంగన్వాడీ కార్యకర్తలు సి హెచ్ ఆర్ కే కుమారి, నాగజ్యోతి, ఏఎన్ఎం విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తపస్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ 'డిస్ట్రిక్ట్ లెవెల్ షైనింగ్ స్టార్స్' అవార్డులు



జంగారెడ్డిగూడెం జులై 17 ప్రభాత వార్త ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లా స్థాయి అవార్డులు "డిస్ట్రిక్ట్ లెవెల్ షైనింగ్ స్టార్స్" కు తపస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35 మంది విద్యార్థులను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేయగా, అందులో తపస్ జూనియర్ కాలేజీకి చెందిన ఇద్దరు విద్యార్థులు స్థానం సంపాదించుకున్నట్లు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుద్దాల గోపాలకృష్ణ తెలిపారు. అవార్డు సాధించిన వారిలో చిట్రోజు యశస్విని, కారం అక్షయ కీర్తన ఉన్నారు.ఇంటర్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టిన విద్యార్థులను, వారికి వెన్నుముకగా నిలిచిన అధ్యాపక, సిబ్బందిని, నిరంతరం సహకరించిన తల్లిదండ్రులను విద్యాసంస్థల చైర్మన్ దాకారపు కృష్ణ అభినందించారు. విద్యార్థుల కష్టానికి, కాలేజీ కల్పించిన నాణ్యమైన విద్యా ప్రమాణాలకు ఈ అవార్డులే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్లు పారేపల్లి నరేష్, గారపాటి ఆదిత్య, బుద్దాల సురేష్, ఎన్ హరిప్రసాద్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ జగదాంబ ఆలయం తరలింపుకు గ్రామస్తులు నిరాకరణ గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం



జీలుగుమిల్లి, జూలై-17, (ప్రభాతవార్త) మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయాన్ని జాతీయ రహదారి విస్తరణ పేరుతో తొలగించడాన్ని గ్రామస్తులు, భక్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆలయం ఉన్నచోటే కొనసాగించాలని, అవసరమైతే రహదారి నిర్మాణం కోసం అదనపు భూ సేకరణ చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు స్పష్టం చేశారు.జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో ఆలయాన్ని మరోచోటికి తరలించి పునర్నిర్మించే అంశంపై శుక్రవారం దేవాదాయశాఖ అధికారులు ఆలయ ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏకగ్రీవంగా ఆలయాన్ని తరలించడానికి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ప్రకటించారు. ఆలయాన్ని తరలిస్తే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.అమ్మవారి ఆలయం గ్రామ ప్రజల సెంటిమెంట్ అని, ఆమెను తమ ఇంటి ఆడపడుచుగా కొలుస్తున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త చిర్రి వెంకటేశ్వరరావు, ఆలయ ఈవో లక్ష్మికి గ్రామస్తులందరూ సంతకాలు చేసిన ఏకాభిప్రాయ తీర్మాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో చాట్రాతి ప్రసాద్, చాట్రాతి భవానీశేఖర్, చక్రి, కోరుకొండ సూరిబాబు, యాంద్ర చంద్రశేఖర్, చిట్టిబొమ్మ సతీష్, మాతంశెట్టి కిషోర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 767 సర్వేనెంబర్ లో సోలార్ ప్లాంట్ పనులు ఆపివేయాలి



టి.నర్సాపురం జూలై 17 ప్రభాతవార్త టి .నర్సాపురం గ్రామం767 సర్వే నెంబర్ లో జరిగే సోలార్ ప్లాంట్ పనులు ఆపివేయలనివ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దారుకు వినతిపత్రం సమర్పించారు. గండి మెట్ట వద్ద ఇండ్లు లేని నిరుపేదలు, కార్మికులు పోరాటం చేసి, అక్కడ ఉన్న భూమిని బాగు చేసుకొవడం జరిగిందనిపేర్కొన్నారు . మనిషికి ఎకరం, ఎకరంన్నర చొప్పున పంచుకుని, ఆ భూమిని సాగు చేసుకుంటూ,మొక్కలు నాటుకుని వాటి ద్వారా వచ్చే ఫలసాయంతో సుమారు 70 మందికి పైగా బడుగు ప్రజలుజీవనాధారంపొందుతున్నా రని తెలిపారు.గత 30 సంవత్సరాలుగా దాదాపు 25 పేద కుటుంబాలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నా రని పేర్కొన్నారు.కానీ ప్రస్తుతం, ప్రభుత్వం వారు ఈ భూములను సోలార్ ప్లాంట్ కోసం తీసుకున్నామని చెబుతూ, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సాగుదారులకు ఎలాంటి సమాధానం చెప్పకుండా, ఇక్కడ ఉన్న మొక్కలను పాడు చేయడానికి మిషన్లను తీసుకువచ్చి శంకుస్థాపన పనులు ప్రారంభించారు. దీనివల్ల నిరుపేద రైతులు జీవనాధారానికి మొక్కలు వేసుకుని అక్కడ గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారికి అన్యాయం జరుగుతుం దని పేర్కొన్నారు దీనిపైన మండల తాసిల్దార్ గారు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బడుగు ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ తల్లికి వందనం జమ చేయాలి



అత్తిలి,జూలై 17( ప్రభాతవార్త) రాష్ట్రంలో అర్హులైన విద్యార్థులందరికీ ఎటువంటి కోతలు లేకుండా తల్లికి వందనం జమ చేయాలని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగ విభాగం పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంతో చేపట్టిన నాటి నుండి ఏం ఒక్క ప్రజా సంక్షేమ పథకం అందించకుండా ప్రజల్ని వంచించడమే లక్ష్యంగా పరిపాలన ముందుకు సాగుతుందని అన్నారు.విద్య అనేది ప్రాథమిక హక్కు అని, ఉన్నత ప్రామాణాలతోనూ, ప్రోత్సాహకాలతోను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, కానీ కూటమి ప్రభుత్వం దానికి వ్యతిరేకంగా పనిచేస్తూ విద్యార్థులు జీవితాలను, భవిష్యత్తును ఫణంగా పెట్టి వారి జీవితాలుతో చెలగాటాలు ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యా సామాగ్రిని ప్రభుత్వం అందించలేదని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు అన్ని రకాలైన విద్యా అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు.గత వైసిపి ప్రభుత్వం విద్యకు, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యత కల్పించి విద్య ప్రమాణాలు పెంచి అన్ని రకాల మౌలిక వసతులను అభివృద్ధి చేసి విద్య వ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు



గణపవరం,జూలై 17 (ప్రభాతవార్త )గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సుబ్బాయమ్మజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా కంటి అధికారి ఐ .. శ్రీనివాస్ బాలికలకు కంటి పరీక్షలు నిర్వహించారు.388 మందిని పరీక్షలు చేయగా 75 మందికి దృష్టి సమస్యలు ఉన్నట్లు ,వారందరికీ ప్రభుత్వం తరపున కళ్ళజోళ్ళు సరఫరా చేస్తారని తెలిపారు.ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని వైద్యాధికారి డాక్టర్ పి .కిరణ్మయి తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు మాట్లాడుతూ ఆకుపచ్చని ఆకుకూరలు వారమునకు రెండుసార్లు తీసుకొనుట వలన కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నున్న పాప ఆశా కార్యకర్తలు రమణ, లక్ష్మి,సీత, జ్ఞాన రత్నం తదితరులు పాల్గొన్నారు.,

# డెంగ్యూ వ్యాధి పై అవగాహనా కార్యక్రమం



గణపవరం, జులై 17 ( ప్రభాత వార్త ) గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం 3 హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నందు వైద్యాధికారి .పి కిరణ్మయి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ మాసోత్సవము సందర్భంగా డెంగు వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామములో ఇంటింటా అవగాహన కల్పించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు మార్గమని ,సమిష్టి భాగ స్వామ్యముతో డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. ప్రతి ఉప ఆరోగ్య కేంద్రము లోని అన్ని గ్రామాలలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉన్నవారిని సమీపంలోని హెచ్ డబ్ల్యూ సి కి వ్యాధి నిర్ధారణ నిమిత్తము ఆశా కార్యకర్తలు పంపించి , వ్యాధి రాకుండా ప్రతి గృహ దర్శనములో చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు, నున్నా పాప,ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం...

### -క్షేత్రస్థాయిలో కూటమి శ్రేణులు సిద్ధం కావాలి: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు-మారంపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం



ద్వారకాతిరుమల,జులై 17 ప్రభాతవార్త : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పిలుపునిచ్చారు. ద్వారకాతిరుమల మండలం మారంపల్లి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.గ్రామంలోని ప్రతి వార్డులో కూటమి అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 45 రోజుల ఇంటింటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పాల్గొని, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా ప్రతి ఇంటికి చేరుకోవాలని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, ఏపూరి దాలయ్య, మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడక శ్రీనివాసరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకుడు పెనుబోయిన మహేష్ యాదవ్, సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, రేగంటి రాంబాబు, బొబ్బ రాము, అద్దంకి శేఖర్, అక్కిశెట్టి సుధాకర్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పాతూరి సహృదయ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు కొత్తపల్లి భరత్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గురజాల చంద్రరావు, మండల నాయకులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, మొగతడక ఓం ప్రకాష్, మండల ఐటీడీపీ అధ్యక్షుడు ఏపూరి కిషోర్‌తో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుంది, ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, జూలై-17, (ప్రభాతవార్త) రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పారదర్శకవంతమైన పాలన అందిస్తుందని ఆ చంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని మార్టేరు, సత్యవరం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 914 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా పరిపాలనలో భాగస్వామి కావాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు అవసరమైన సేవలను సకాలంలో అందిస్తోందని తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు భూ యాజమాన్యానికి అధికారిక ధ్రువీకరణగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెరిగిన పెన్షన్లు, 'తల్లికి వందనం' వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి, పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మార్టేరు ఇళ్ల పట్టాల పంపిణీ సమయంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యేపై విమర్శలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలులో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# పెదవాగు ప్రాజెక్టు గండి వెంటనే పూడ్చాలి

### -సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా డిమాండ్



వేలేరుపాడు, జూలై 17(ప్రభాత వార్త ):వేలేరుపాడు, కుకునూరు మండలాల రైతులకు సాగునీరు, తాగునీటి ప్రధాన ఆధారమైన పెదవాగు ప్రాజెక్టు గండిపడి రెండేళ్లు పూర్తయినా ప్రభుత్వం ఇప్పటికీ గండిని పూడ్చకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా నాయకులు విమర్శించారు.ఈ మేరకు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం మద్దిగట్ల గ్రామంలో ఆయకట్టు రైతులతో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ పెదవాగు ప్రాజెక్టు గండిని వెంటనే పూడ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పునరుద్ధరణలో ఆలస్యం వల్ల వేలాది ఎకరాల సాగు భూములు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, పోలవరం డివిజన్ కార్యదర్శి కట్ట ముత్యాలరావు, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎస్కే మున్ని, కుకునూరు మండల కార్యదర్శి కంగాల కల్లయ్య, పార్టీ మండల నాయకులు ఆశి లక్ష్మయ్య, మచ్చ ప్రశాంత్, సున్నం భీమరాజు, మచ్చ సుభద్ర, పురం కామరాజు, రాణి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ స్వర్ణ వస్త్రనిధికి విరాళం



భీమవరం జులై 17 ప్రభాతవార్త పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి సంపూర్ణ స్వర్ణవస్త్రం నిధికి పెన్నాడ కి చెందిన సోము స్వరూప్ కుమార్ వారి కుమార్తె గీత సహస్ర పేరుమీద 100,116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళంగా అందచేసినారు ఆలయ అర్చకులు వీరికి పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం చైర్మన్ బొండాడ నాగభూషణం ధర్మకర్త పాపోలు ఏడుకొండలు ప్రసాదం ఫోటో అందచేసినారు.

## వైఎస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా యుగంధర్



భీమవరం జులై 17 ప్రభాతవార్త వైఎస్సార్ సిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా భీమవరం మాజీ కౌన్సిలర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ కోడే యుగంధర్ నియమితులయ్యారు. వైఎస్సార్ సిపి పార్టీకి ఎన్నో విధాలుగా తన సేవలను అందిస్తున్న యుగంధర్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఇచ్చిన పదవి బాధ్యతలు చిత్తశుద్ధిగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యుగంధర్ అన్నారు. నాకు పదవి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భీమవరం నియోజక వర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియమితులైన యుగంధర్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు మిత్రులు అభినందనలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే పేదలకు ఆరోగ్య భద్రత

### -తోట సీతారామలక్ష్మి.



భీమవరం జులై 17 ప్రభాతవార్త నియోజకవర్గంలోని పేద ప్రజలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి శాస్త్ర చికిత్సకు ముందుగానే కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ కుటమీ ప్రభుత్వం పేదల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేశారని భీమవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి తెలిపారు. .భీమవరం మండలం గుట్లపాడు గ్రామానికి చెందిన రేవు స్వాతి రాణి హేమంత్ కుమార్ లకు చెందిన మూడు రోజుల శిశువు ఆరోగ్య చికిత్సకు 1 లక్ష 48 వేల రూపాయలు నాగిడిపాలెం గ్రామానికి చెందిన నాగిడి వెంకటేశ్వర్లు కాళ్ల శాస్త్ర చికిత్సకు 2 లక్షల 50 వేల రూపాయలను వైద్య చికిత్స సీఎం సహాయనిధి నుండి ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక సహాయాన్ని నియోజకవర్గ ఇన్చార్జి ఎంపి తోట సీతారామలక్ష్మి నియోజవర్గ టిడిపి కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా భీమవరం మండల టిడిపి అధ్యక్షుడు కోయ్యలగడ్డ గణపతి మాట్లాడుతూ ఇటీవల జన్మించిన శిశువుకు మరియు కాళ్ల ఆపరేషన్ నిమిత్తం అత్యవసర శాస్త్ర చికిత్సకు నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మికి తెలిపిన వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ బొడ్డు మోహన్ రేవు వెంకన్న కోళ్ల నాగబాబు జవ్వాది గణేష్ సంబంధిత గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి



చాట్రాయి, జులై 17,ప్రభాతవార్త చాట్రాయి మండలంలో 1,269 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, రజిక వృత్తిదారులకు ఎల్పీజీ ఇస్త్రీ పెట్టెల ఉచిత పంపిణీ చేశారు.సామాజిక సేవలో నిరంతరం ముందుండే రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో, బీజీఆర్ మైనింగ్ ఉ ఇన్‌ఫ్రా లిమిటెడ్ మరియు షార్ ప్రాజెక్ట్స్ సహకారంతో శుక్రవారం ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలో రెండు ముఖ్యమైన సేవా కార్యక్రమాలు నిర్వహించింది. చాట్రాయి మండల రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో చాట్రాయి మండలంలోని 54 ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న 1,269 మంది విద్యార్థులకు 3.50 లక్షలు విలువైన 6,400 నోట్‌బుక్స్ పంపిణీ చేసేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. అనంతరం చాట్రాయి జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణంలో గ్రామీణ ప్రాంత ఇస్త్రీ వృత్తిదారుల జీవనోపాధిని మెరుగుపరిచడం మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఎల్పీజీ ఐరన్ బాక్స్‌ల పంపిణీ చేసారు. చాట్రాయి మండలంలోని 8 గ్రామాలకు చెందిన 14 మంది ఇస్త్రీ వృత్తిదారులకు అందించారు. ఈ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అందించడంతో పాటు, సంప్రదాయ ఇస్త్రీ వృత్తిదారులకు ఆధునిక, ఇంధన పొదుపు సౌకర్యాలను అందించి వారి జీవనోపాధి మెరుగుపడేలా చేయడం ప్రధాన లక్ష్యమని క్లబ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమములో బీజీఆర్ మైనింగ్ డైరెక్టర్ రోటేరియన్ వి. బాలకోటి రెడ్డి, ఎంఈవో-1 ఎం. శ్రీనివాస్, ఎంఈవో-2 వి.ఎస్.వి. బ్రహ్మం చారి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు రోటేరియన్ పి. చక్రవర్తి రెడ్డి, కార్యదర్శి వెంకట్ ఎన్. రెడ్డి, డైరెక్టర్ -- సర్వీస్ ప్రాజెక్ట్స్ అభిషేక్ రెడ్డి ఆనమ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లక్ష్మి విసిరెడ్డి, సతీష్ రెడ్డి, బాబి మార్ని, వజ్రాల రాజగోపాల్ తదితరులు పాల్గొంటారు.

## 400 మంది మహిళలచే లక్ష కుంకుమార్చన

### -ఈనెల 19న మావుళ్ళమ్మ అమ్మవారి ప్రథమ వార్షిక జాతర మహోత్సవం-పూజలో పాల్గొన్న కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి



భీమవరం జులై 17 ప్రభాతవార్త అమ్మవార్ల జాతరలు కుంకుమార్చన పూజలు ఎంతో శుభ పరిణామమని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి వెంకటేశ్వరి దేవి అన్నారు. భీమవరం నరసయ్య అగ్రహారంలో గరువు వీధిలో శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ప్రథమ వార్షిక మహోత్సవాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. లలిత సహస్ర నామ బృందం, దాసాంజనేయ స్వామి భక్త కమిటీ, లలిత పారాయణ భక్తులు 400 మందిచే లక్ష కుంకుమార్చన నిర్వహించారు. మేళా తాళాలతో డప్పుల వాయిద్యాలతో వేద మంత్రాలతో లలిత సహస్ర పారాయణం, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. చెరుకువాడ నిర్మల, విన్నకోట వినాయక్, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మూడు రోజులపాటు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈనెల 19న శక్తి వేషధారణ, గరగలతో అమ్మవారి జాతరను నిర్వహిస్తామని అన్నారు. భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు మల్లవరం దుర్గాప్రసాద్, దాసరి సునీత, వి లక్ష్మణ్, ముత్యాలపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించేందుకు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించండి!

### -జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ!




భీమవరం జులై 17 ప్రభాతవార్త వస్తున్న అవకాశాలు అందించుకొని క్రీడాకారులు ఏదో ఒక క్రీడలో మంచి ప్రావీణ్యాన్ని పెంపొందించుకుంటే మానసిక ఒత్తిడి నుంచి దూరం కావచ్చని పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. సాగి రామకృష్ణంరాజు మెమోరియల్ పేరిట స్థానిక ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కమ్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ ఛాంపియన్షిప్ 2026 శుక్రవారం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభం అయ్యాయి. కార్యక్రమానికి క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ విద్యార్థులకు గతంలో మానసిక ఒత్తుడులు ఉండేవి కావు అన్నారు. చక్కగా చదువుకొని ఏదో ఒక ఆటతో సేదతీరే వారన్నారు. ప్రస్తుతం టీవీ ,సెల్ ఫోన్, ఇంటర్నెట్ చాటింగ్ లు ఇత్యాది వచ్చిన తర్వాత విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడిని జయించాలంటే కష్టపడి చదవాలి, క్రమశిక్షణ పెంపొందించుకోవాలి, ఆటల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి అనే ఆమె విద్యార్థులకు నొక్కి చెప్పారు. తను అప్పుడప్పుడు స్ట్రెస్ ఫ్రీ కోసం బ్యాడ్మింటన్ ఆడుతుంటానని చెప్పారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత వర్మ మాట్లాడుతూ తమ కళాశాలలో క్రీడాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అన్ని రకాల క్రీడలకు తమ కళాశాల వేదికగా నిలుస్తుంది అన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ హరిమోహన్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ తమ కళాశాలలో జిల్లా స్థాయి సెలక్షన్స్ కం టోర్నమెంట్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా తణుకు పట్టణానికి చెందిన ఎస్ హేమంత్ శ్రీ అనే క్రీడాకారుడు ఆసియా గేమ్స్ లో చైనాలో భారతదేశం తరపున ఆడిన సందర్భాన్ని పురస్కరించుకొని అతనిని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల తరపున జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ సెలక్షన్సు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం వంశీకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేన విధంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల నుండి 460 మంది పైగా క్రీడాకారులు హాజరు కావడం విశేషం అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే ఎస్ ఆర్ ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి కిషోర్, జవాది కిషోర్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సత్యనారాయణ రాజు, వి అవినాష్, జి సారిక, జి లోహిత తదితరులు పాల్గొన్నారు. కాగా 11 ప్లస్ నుండి 19 ప్లస్ వరకు జిల్లాస్థాయి ఎలక్షన్ జరగా 35 ప్లస్ నుండి 75 ప్లస్ వరకు వెటర్న్ క్రీడాకారుల సెలక్షన్ జరుగుతుందని జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ తెలిపారు. ఫోటో రైట్ అప్: 1.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్.కల్ప శ్రీ, 2. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఎస్ హేమంత్ శ్రీను సత్కరిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్. 3. బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రారంభిస్తున్న ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ)

## షైనింగ్ స్టార్స్ గా చాట్రాయి మండలం నుండి ఆరుగురు ఎంపిక

### - వికాస్ విద్యార్థులు విజయదుందుభి



చాట్రాయి, జులై 17 ప్రభాతవార్త షైనింగ్ స్టార్స్ గా చాట్రాయి మండలం నుండి ఆరుగురు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి 1 ఎం శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో వికాస్ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు ఎంపికే కాగా మరో ఇద్దరు ఉషోదయ పబ్లిక్ స్కూల్ నుండి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వికాస్ స్కూలుకు చెందిన వల్లా శీతిక 578, ఆకుల నాగ వెంకట సత్యనారాయణ 572, కర్రీ కీర్తన 585, హసావతు బాలు తేజస్వి 577, ఉషోదయ పాఠశాలలకు చెందిన 582, ప్రొద్దుటూరు స్నేహ 592 ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థుల తల్లి గాని తండ్రి గాని ఈనెల 20న ఏలూరులో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. పాఠశాలల ప్రిన్సిపల్స్ కూడా పాల్గొనవచ్చు అని ఆయన తెలియజేశారు.

## షైయ్ నింగ్ స్టార్ అవార్డులు పొందిన వారికి అభినందన

అత్తిలి, జులై 17(ప్రభాత వార్త ) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ ఎస్ సి 2026 షినింగ్ స్టార్స్ అవార్డు లలో అత్తిలి మండలం బల్లిపాడు ఉన్నత పాఠశాల కు చెందిన జి . గ్లోరి అక్షర, ఎస్ వాక్యశ్రీ లు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, గ్రామ పెద్ద లు అభినందించారు.

## రీ సర్వే డ్యూటీ గా కాళీ కృష్ణ



అత్తిలి,జూలై 17( ప్రభాత వార్త ) అత్తిలి మండలంలో కొత్తగా రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ గా డిప్యూటేషన్ పై నియమితులైన కాళీ కృష్ణ విధులలో చేరారు. ఈ సందర్భంగా మండలంలోని వీఆర్వోలు ఆయనకు స్వాగతం పలికారు.

## పాతపాడు గ్రామస్తులకు పూర్వార్జిత భూములు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ కల్పించాలని విజ్ఞప్తి




మొగల్తూరు, జూలై 17 (ప్రభాతవార్త):మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలో సుమారు 150 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న తమకు పూర్వజిత భూములు, ఇళ్ల స్థలాలపై చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించాలని గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తరతరాలుగా అదే ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ భూములకు పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. గత 50 సంవత్సరాలుగా కుళాయి పన్ను, విద్యుత్ బిల్లులు తదితర ప్రభుత్వ చెల్లింపులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని, వాటికి సంబంధించిన ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.అయితే భూములు, ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పాతపాడు గ్రామంలోని పూర్వజిత భూములు, ఇళ్ల స్థలాలకు చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, సంబంధిత అధికారులు గ్రామాన్ని పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## వృథా నీటిని సద్వినియోగం చేసుకోవడంపై అవగాహన కల్పించాలి

### -స్వచ్ఛ ఆంధ్ర శిక్షణలో అధికారులు



మొగల్తూరు, జూలై 17 (ప్రభాతవార్త):గ్రామాల్లో ఉత్పత్తి అవుతున్న వృథా నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు నీటి సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ అంశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మొగల్తూరు మండల డిప్యూటీ ఎంపీడీవో మేడిద నవీన్ కిరణ్, జీవీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ సూచించారు.శుక్రవారం మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారంతో గ్రామ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించిన రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు.ఇళ్లలో స్నానపు గదుల నుంచి వెలువడే వృథా నీటిని పచ్చని మొక్కలకు వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే వంటగది సింకుల నుంచి వచ్చే మురుగు నీటిని కూడా ఇంటి పరిసరాల్లోని మొక్కలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెప్టిక్ ట్యాంకుల ద్వారా నీరు సహజసిద్ధంగా భూమిలోకి ఇంకిపోయే విధానంపై కూడా శిక్షణలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రహీం, టీడీలు రవికిషోర్, పొన్నమండ సత్యనారాయణ, శ్రీకాంత్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నూజివీడులో మణిరత్నం పై హత్యాయత్నం



నూజివీడు, జూలై 16 ప్రభాతవార్త: నూజివీడు పట్టణ సమీపంలోని బోరవంచ వెళ్లే రోడ్లో గురువారం రాత్రి ఒక వ్యక్తిపై హత్యాయత్నం జరిగిన సంఘటన జరిగింది. నూజివీడు మండలం బోరవంచ గ్రామానికి చెందిన మందోడు మణి పై నూజివీడు పట్టణ సమీపంలో దాడి జరిగింది. బోరవంచ గ్రామం నుంచి తమ సహోదరుడుతో కలిసి బైక్ పై నూజివీడు వస్తుండగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కారులో వీరు బైక్ను వెంబడించి ఢీ కొట్టినట్లు బాధితుడు వాపోయాడు. బైక్ పై నుంచి వారు కింద పడగా కారులో నుంచి దుండగులు కిందకు దిగి ఇనుప రాడ్లు, కత్తులతో పై మణిరత్నం పై దాడి చేసినట్లు వారు పేర్కొన్నారు. బాధితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా దుండగులు వెంబడించి కత్తితో కాలు భాగం పై నరికినట్లు వివరించారు. బాధితుడు సహోదరుడు సహాయంతో నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. నూజివీడు పట్టణ సీఐ సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.03) రాజీవ్ సర్కిల్ నుంచి బోరవంచ వెళ్లే దారి ముందు చింతచెట్ల సమీపంలో మందోడు మణిపై దాడి చేసిన గుర్తుతెలియని వ్యక్తులు రెండు మోకాళ్ల విరకొట్టి , కుడి పాదాన్ని నరికేశారు .

## దస్తావేజుల లేఖర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం - పొత్తూరి రామరాజు



నరసాపురం జూలై 17 ప్రభాతవార్త నియోజకవర్గంలోని నరసాపురం పట్టణం,మొగల్తూరు, నరసాపురం మండలాల దస్తావేజుల లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లేఖర్లు నినాదాలు చేస్తూ తమ సమస్యలను వివరించి, టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన జీవో నెం. 396ను విడుదల చేయడం వల్ల తమ వృత్తిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో అమల్లోకి వస్తే వేలాది మంది దస్తావేజుల లేఖర్లు, వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు.తమ వృత్తిని, కుటుంబాల జీవనోపాధిని కాపాడేలా ప్రభుత్వం తక్షణమే ఈ అంశాన్ని పునసమీక్షించాలని కోరుతూ, ఈ నెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు ప్రకటించారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా సహకరించాలని పొత్తూరి రామరాజును విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, దస్తావేజుల లేఖర్ల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నానని, సంఘం ప్రతినిధులు వ్యక్తం చేసిన సమస్యలను సంబంధిత ప్రభుత్వ పెద్దలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లేఖర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు సేవలందిస్తున్న దస్తావేజుల లేఖర్ల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నరసాపురం, మొగల్తూరు దస్తావేజుల లేఖర్ల సంఘం నాయకులు, సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఘన సత్కారం





ఆచంట, జూలై-17, (ప్రభాతవార్త) ఏపీ ఎస్ఎస్సీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ఆచంట వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి పరీక్షలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా శృంగవృక్షం రమణి దుర్గ 578 మార్కులు సాధించి బీసీ విభాగంలో 'షైనింగ్ స్టార్' అవార్డు అందుకోగా, నల్లగొండ మహిమ రాజు 540 మార్కులు సాధించి ఎస్టీ విభాగంలో 'షైనింగ్ స్టార్' అవార్డు అందుకున్నారు. ఈ ఇద్దరు విద్యార్థుల ప్రతిభను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రశంసించారు.విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బందిని ఎస్ఎంసీ చైర్మన్ గుత్తుల చిరంజీవి, సభ్యులు, ఎంఈవో-1, ఎంఈవో-2 అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు అనుసూరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఇడిపి ప్రసాద్, మల్లికార్జున శ్రీనివాసరావు, డీఎస్ఎస్ మూర్తి, బండి ప్రసాద్లను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## భీమవరంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు



భీమవరం జులై 17 ప్రభాతవార్త న్యాయవ్యవస్థ బలం విశ్వాసనీయతపైనే ఆధారపడి ఉంటుందని డిఎన్నార్ లా కళాశాల ప్రిన్సిపాల్ వై అశోక్ బాబు అన్నారు. శుక్రవారం భీమవరం డిఎన్నార్ లా కళాశాలలోని న్యాయ దేవత విగ్రహం వద్ద శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. అశోక్ బాబు మాట్లాడుతూ ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది అని అన్నారు. లా కళాశాల కి ఆర్డినేటర్ ఎంవి కృష్ణంరాజు మాట్లాడుతూ విచారణ ప్రక్రియలో పారదర్శకత, సమర్థత, స్పష్టత తీర్పులో స్వచ్ఛతలు న్యాయ వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా అంతర్జాతీయ న్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ సృష్టికి కారణమైన ఒడంబడిక రోమ్ స్టాట్యు వార్షికోత్సవము కారణంగా ఇంటర్నేషనల్ జస్టిస్ డే కోసం ఎంచుకున్నారన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మనం న్యాయాన్ని కాపాడితే న్యాయమే మనల్ని కాపాడుతుందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, పి అమూల్యరావు, పి భాస్కరరావు, వాణి, లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లిలో వృద్ధ మహిళకు కరోనా నిర్ధారణ

ఆగిరిపల్లి: జూలై 17 ప్రభాతవార్త ఆగిరిపల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధ మహిళకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అవటంతో గ్రామంలో ప్రజలు భయాందోళన చెందుతున్నారు . గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు తదితర ఆరోగ్య సమస్యలతో ఆమె గత 15 రోజులుగా మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సలో భాగంగా నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది ఆమె కుటుంబ సభ్యుల రక్త నమోనాలను పరీక్ష కోసం ఏలూరులోని పరీక్షా కేంద్రానికి పంపినట్లువైద్యాధికారీ డాక్టర్ టీ నా తెలిపారు.సదరు మహిళ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళన చెందకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమెసూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

### - ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా కృషి: పొత్తూరి రామరాజు



నరసాపురం రూరల్ జూలై 17 ప్రభాతవార్త నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానంగా పెన్షన్ మంజూరు, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా ఇబ్బందులు, రహదారుల దుస్థితి, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతులు అందజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, కొలచిన పద్మ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు.పట్నాల జగన్ నరసాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు యర్రం శెట్టి నాగేశ్వరావు నియోజకవర్గ రైతు తెలుగు అధ్యక్షులు, సమతం వెంకటేశ్వరరావు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ చీకట్ల కనకదుర్గ, బస్వాని నాగమణి,జక్కం కాశీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాలు, వార్డుల నుంచి వచ్చిన ప్రజలు పాల్గొని తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించారు.

## నవ్ సైనిక్ క్యాంప్ పూర్తి చేసిన వై. ఎన్. ఎన్. సి. సి. క్యాడెట్లు



నరసాపురం జులై 17 ప్రభాతవార్త నరసాపురంలోని శ్రీ వై.ఎన్. కళాశాలకు చెందిన 7(ఏా) నేవల్ ఎన్.సి.సి. యూనిట్ క్యాడెట్లు సి.సి. ఎల్. శ్రీరామ్ వెంకట్ మరియు పి.ఓ.సి. పి. ప్రవీణ్ ప్రతిష్ఠాత్మకమైన నవ్ సైనిక్ క్యాంప్ -- 2026కు ఎంపికై, విజయవంతంగా క్యాంప్ ను పూర్తి చేసి కళాశాలకు, ఎన్.సి.సి. యూనిట్‌కు గర్వకారణంగా నిలిచారు.దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన ఎన్.సి.సి. క్యాడెట్లు మాత్రమే పాల్గొనే ఈ నవ్ సైనిక్ క్యాంప్‌లో నౌకాదళ శిక్షణ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, సాహస కార్యక్రమాలు మరియు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ అందించారని' క్యాడెట్లు తెలియచేశారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఓ కరస్పాండెంట్ డా. అందే రామ్ సతీష్, వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి రఘురామారావు మాట్లాడుతూ, 'క్యాంప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి కళాశాలకు మరియు 7(ఏా) నేవల్ ఎన్.సి.సి.యూనిట్‌కు మంచి పేరు తీసుకువచ్చారని'విద్యార్థి క్యాడేట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, ఐ.క్యూ.ఎ.సి. కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గంధం శ్రీ రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ సంజయ్ రౌత్రే, అసోసియేట్ ఎన్.సి.సి. ఆఫీసర్ సబ్ లెఫ్టినెంట్ జి.ఎం. సునీత మరియు పర్మనెంట్ ఇన్‌స్ట్రక్టర్ స్టాఫ్ ఎంపికైన క్యాడెట్లను అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన ఎన్.సి.సి. అధికారులు, పి.ఐ. స్టాఫ్ మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసింది.

## గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించాలి

### -డిప్యూటీ ఎంపీడీవో ఎం.వెంకటేష్



తాడేపల్లిగూడెం జులై 17 (ప్రభాతవార్త) గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించి, ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని తాడేపల్లిగూడెం డిప్యూటీ ఎంపీడీవో ఎం.వెంకటేష్ సూచించారు.తాడేపల్లిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శుక్రవారం రెండోరోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వేరు చేసి, సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ద్వారా స్వచ్ఛ గ్రామాల లక్ష్యాన్ని సాధించవచ్చుని, గ్రామ పంచాయతీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీసోర్స్ పర్సన్ టి.రవిచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటి పునర్వినియోగం, సురక్షిత నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎం. రవికిరణ్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభ్యుదయమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



పెంటపాడు,జులై 17 (ప్రభాత వార్త) గ్రామాల అభ్యుదయమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలంలోని అలంపురం గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు భారీగా నిధులు కేటాయించిందన్నారు. కొత్త పెన్షన్లపై ప్రజల్లో ఉన్న సందేహాలను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు మాత్రమే కొత్త పెన్షన్లు ఇచ్చిందని విమర్శించారు. తల్లికి వందనం పథకం కింద అల్లంపురం గ్రామ ప్రజలకు ఏడాదికి రూ.82.95 లక్షలు అందుతున్నాయని తెలిపారు. ఆటో నేస్తం పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం కింద 355 మంది రైతులకు రూ.1.40 కోట్ల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు.ఇన్‌పుట్ సబ్సిడీగా 258 మంది రైతులకు రూ.30.09 లక్షలు పంపిణీ చేశామని తెలిపారు. గ్రామంలో కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామని చెప్పారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామ స్థాయిలో చర్చలు జరగాలని పిలుపునిచ్చారు.కుల, మతాలకు అతీతంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ చొరవతో రూ.2 కోట్లతో దయాలసిస్ కేంద్రం మంజూరైందని తెలిపారు. గ్రామ రహదారుల అభివృద్ధికి అదనంగా నిధులు కేటాయించారని చెప్పారు.జల్ జీవన్ మిషన్ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని వెల్లడించారు.గ్రామాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం బీబీఆర్ఎంబీ కింద రూ.7,787 కోట్ల నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.3.30 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రతిపక్షం అభివృద్ధిపై కాకుండా వ్యక్తిగత విమర్శలకే పరిమితమైందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు, అన్నివర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, జగన్ మోహన్ రెడ్డి ప్రజలను కుల, మతాల పేరుతో విభజించి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. భూ హక్కుల చట్టాలు, పాస్ పుస్తకాల వ్యవహారంలో గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పోలవరం, అమరావతి అభివృద్ధిపై దృష్టి సారించిందని చెప్పారు. గత ఐదేళ్లలో అమరావతి అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని పేర్కొన్నారు. వ్యక్తిగత దూషణలు, సోషల్ మీడియాలో వేధింపుల రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలని కోరారు.కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా, ఎన్టీఆర్ భరోసా, ఆటో నేస్తం, పెన్షన్ల వంటి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని అన్నారు.ఆక్వా రైతుల సమస్యలపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆక్వా రంగం కుదేలైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులను ఆదుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో దూసుకుపోతుందని, దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్ లో పీహెచ్‌డీ, ఎంటెక్ విద్యార్థులకు మానసిక శ్రేయస్సుపై అవగాహన కార్యక్రమం



తాడేపల్లిగూడెం, జులై 17 (ప్రభాత వార్త) నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని పీహెచ్‌డీ, ఎంటెక్ విద్యార్థులకు మానసిక శ్రేయస్సు అనే అంశంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వరరెడ్డి కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ శ్రీవాణి టేకి మాట్లాడుతూ విద్యా, పరిశోధనా రంగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలంటే వృద్ధి దృక్పథం (గ్రోత్ మైండ్‌సెట్) ను అలవరుచుకోవటం ఎంతో ముఖ్యమని తెలిపారు. విజయవంతమైన జీవితానికి సానుకూల ఆలోచనా విధానం, నిరంతర అభ్యాసం, పట్టుదల ఎంతో కీలకమని తెలిపారు. గ్రోత్ మైండ్‌సెట్ ను ఓర్పు, కృషి, నిరంతర శ్రమ, సానుకూల వైఖరి, ప్రేరణ, క్రమశిక్షణ వంటి విలువల ద్వారా పెంపొందించుకోవచ్చుని చెప్పారు. పరిశోధనలో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవడం, వైఫల్యాలను విజయానికి మెట్టుగా భావించి ముందుకు సాగడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవటం వంటి విషయాలు గురించి వివరించారు. మరో సైకాలజిస్ట్ లంక మైత్రి "ఇంపోస్టర్ సిండ్రోమ్‌ను అధిగమించడం అనే అంశంపై మాట్లాడారు. మానసిక శ్రేయస్సే పరిశోధనల్లో విజయానికి బలమైన పునాది అని తెలిపారు. పరిశోధకుల్లో కనిపించే ఆత్మన్యూనత భావం, తమ సామర్థ్యాలపై అనుమానాలను అధిగమించే పద్ధతులు, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని నిలబడటం వంటి అంశాల గురించి తెలియజేశారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ స్థైర్యం, పరిశోధనలో మెరుగైన ప్రతిభ కనబరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. అనంతరం పిహెచ్డి ఎంటెక్ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## శాకంబరీ అలంకారంలో బలుసులమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వలవల బాబ్జి



తాడేపల్లిగూడెం జులై 17 (ప్రభాతవార్త)ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని పట్టణ పుర దేవత బలుసులమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం వైభవంగా నిర్వహించిన శాకంబరీ దేవి అలంకార మహోత్సవం కనులవిందుగా సాగింది. ఈ మహోత్సవంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) సతీసమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ బాబ్జి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, హారతులు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో శాకంబరీ దేవి అలంకారానికి విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందన్నారు. అమ్మవారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పట్టణ ప్రజల ఆరాధ్య దైవం బలుసులమ్మ అమ్మవారిని ఆషాడ మాసం మొదటి శుక్రవారంలో శాకంబరీ దేవిగా అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్లోని వ్యాపారులు కూరగాయలు ఇచ్చేందుకు ముందుకురావటం అభినందనీయమని ప్రశంసించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం అంజి, దాట్ల జగన్నాధరాజు వంటి సభ్యులు 24 గంటలు కష్టపడి ఆలయాన్ని కూరగాయలతో ఎంతో అందంగా తీర్చిదిద్దారన్నారు. బలుసులమ్మ తల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి, కమిషనర్ ను ఆలయానికి తీసుకురావటంతోపాటు ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలని కొరతామని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, పద్మనాభుని మురళి, గురుజు సూరిబాబు, దాట్ల జగన్నాథరాజు, దొడ్ల బాలాజీ, మల్లిక్, పుట్టా దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ - 2026 లో తిరుమల విద్యార్థుల తిరుగులేని ఫలితాలు




భీమవరం టౌన్, జూలై 17 : ప్రభాతవార్తశుక్రవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2026 - నీట్ ఫలితాల్లో తిరుమల విద్యార్థులు తిరుగులేని ర్యాంకులు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ తిరుమల రావు నున్న తెలియజేశారు. ఎన్ టి ఎ విడుదల చేసిన నీట్ - 2026 ఫలితాల్లో ఎం తనూష ఆల్ ఇండియా 825 వ ర్యాంక్ సాధించినట్లు తిరుమలరావు తెలిపారు. అదేవిధంగా పి.బి గణేష్ 1797 వ ర్యాంకు, బి పి చంద్రమౌళి 2046 వ ర్యాంక్, పి కీర్తన 4364 వ ర్యాంక్, పి అర్జున్ 6028 వ ర్యాంక్, కె శ్రావ్య 6538, బి శిరీష 9039 వ ర్యాంక్, జి ఎల్ శృతి 9156 వ ర్యాంక్ సాధించినట్లు వివరించారు. వివిధ విభాగాల నుండి అతి తక్కువ మంది విద్యార్థులతో సుమారు 35 మంది పైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించగలరని అన్నారు. అంతేగాక ప్రతిష్ఠాత్మకమైన ఎయిమ్స్ వంటి కళాశాలలో ఐదుగురు పైగా సీట్లు సాధించే అవకాశం ఉందని తెలిపారు. చక్కటి ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యా ర్థులను తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్లు జి సతీష్ బాబు, ఎస్ సాయిరాజు, పి శ్రీనివాస వర్మ అభినందిస్తూ సహకరిం చిన తల్లిదండ్రు లకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

## ఎం వి ఐ కార్యాలయాలలోని లైసెన్సుల జారీకి అనుమతి

అత్తిలి,జూలై 17( ప్రభాతవార్త) మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాల యాల లోనే వ్యక్తిగత వాహనాలకు చెందిన కార్యకలాపాలను అక్కడే పూర్తిచేసేలా ప్రభుత్వం అధికారాలుఇవ్వడం పట్ల అత్తిలి మండలం కే ఎస్ గట్టు గ్రామానికి చెందిన యాళ్ల స్వామి హర్షాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చాలామందికి రెండు చక్రాల మోటార్ వాహనాలు ఉన్నప్పటికీ వాటికి లైసెన్స్ పట్ల సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.దీనిపై గత మే 21న ముఖ్యమంత్రి కార్యాలయానికి తాను లేఖ రాసినట్లు తెలిపారు. గ్రామీణలకు సకాలంలో తక్కువ ఖర్చుతో లైసెన్సులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దీనిపై రవాణా అధికారులు రాష్ట్రంలోని 19 ఎం.వి.ఐ కార్యాలయాలకు లైసెన్సులు జారీ పై పూర్తి అధికారం ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. దీనితో ఆర్టీవో కార్యాలయంలో నుండి క్రియారెన్స్ తీసుకోవలసిన అవసరం ఉండదన్నారు. దీనివల్ల 116 మండలాలకు చెందిన వారికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

## బండి ముత్యాలమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో చండీ హోమం



మొగల్తూరు, జూలై 17 (ప్రభాతవార్త): మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ పుణ్యకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.చండీ హోమం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## జన్నతుల్ బఖీ (ఖాబ్రస్తాన్ ) ప్రాంగనాన్ని అభివృద్ధి



నరసాపురం ప్రభాతవార్త తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర ఐ.టీ. శాఖామాత్యులు నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో జన్నతుల్ బఖీ (ఖాబ్రస్తాన్ ) ప్రాంగనాన్ని అభివృద్ధి చేసి అనంతరం ప్రారంభత్సవశీ చేస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన మండలి చైర్మన్, టీడీపీ పొలిటిబ్యూరో సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎం. ఏ. షరీఫ్.